teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

## హైదరాబాద్ నగరంలో ఘనంగా రంజాన్ వేడుకలు

వేడుకల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

.. వివరాలు 2లో



ములుగు | సంపుటి : 02 | సంచిక : 359 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 12 ఏప్రిల్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.



# నిరక్షరాస్యులపై ఫోకస్

న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాంకు శ్రీకారం చుట్టబోతున్న ప్రభుత్వం


జూన్ రెండో వారంలో అమలుకానున్న పథకం

## వయోజనుల్లో అక్షరాస్యతను పెంచేందుకు కొత్త పథకం

**రాష్ట్రవ్యాప్తంగా వయోజనుల్లో అక్షరాస్యతను పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం కొత్త పథకానికి శ్రీకారం చుట్టబోతున్నది. న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం (ఎన్ఐఎల్పీ)ను అమలుచేయాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఈ వేసవి సెలవుల్లోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని భావించినా ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో వాయిదావేశారు. జూన్ రెండో వారం నుంచి ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలుచేస్తారు. 15 ఏండ్లు నిండిన నిరక్షరాస్యులను గుర్తించి, వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దుతారు.**

హైదరాబాద్, ఏప్రిల్ 11 (తీన్మార్ న్యూస్): నిరక్షరాస్యులు, డ్రాపౌట్లను వారి వయస్సు, విద్యార్హతలను బట్టి చదువుకునేలా ప్రోత్సహిస్తారు. ఓపెన్‌స్కూల్, దూరవిద్య ద్వారా వారి అభిరుచుల మేరకు అందుబాటులో ఉన్న కోర్సుల్లో చేర్పిస్తారు. గతంలో సాక్షరభారత్ పథకాన్ని అమలుచేశారు. ఈ పథకం కోసం వలంటీర్లను నియమించి కొంత పారితోషికం ఇచ్చేవారు. కానీ, ఇప్పుడు పారితోషికం ఇవ్వకుండా స్వచ్ఛందంగా పనిచేసే వలంటీర్ల సేవలను వినియోగించుకుంటారు. అంగన్‌వాడీ టీచర్లు, సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులు, టీచర్లు, విద్యార్థులు, వలంటీర్ల సహాయాన్ని తీసుకుంటారు. ఎన్ఐఎల్పీ కార్యక్రమ అమలు బాధ్యతలను జిల్లా విద్యాశాఖాధికారులకు అప్పగించారు. జిల్లాస్థాయిలో

మిగతా 2 లో



## కవితను అరెస్ట్ సీబీఐ అధికారులు

సంతృప్తికర సమాధానం లభించకపోవడం వల్లే అరెస్ట్

ఈ నెల 23 వరకు కొనసాగనున్న జ్యుడీషియల్ కస్టడీ

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 11 (తీన్మార్ న్యూస్): దేశవ్యాప్తంగా ప్రకంపనలు పుట్టించిన ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణం కేసులో అరెస్ట్ అయిన భారత్ రాష్ట్ర సమితి శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత కష్టాలు మరింత పెరిగాయి. ఇప్పటికే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఆమెను అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఆమె జ్యుడీషియల్ కస్టడీలో కొనసాగనున్నారు. తీహార్ జైలులో ఉంటూ ఈడీ విచారణను ఎదుర్కొంటోన్నారు. తాజాగా ఇదే కేసులో సీబీఐ అధికారులు కూడా కవితను అరెస్ట్ చేశారు. ఢిల్లీ మద్యం కుంభకోణం పాలసీలో

మిగతా 2 లో

## కాంగ్రెస్ పార్టీ, ఎంఐఎంలవి కుమ్మక్కు రాజకీయాలు

బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి ఆరోపణలు



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 11 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ, ఎంఐఎంలు కుమక్కు రాజకీయాలు చేస్తున్నాయని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి ఆరోపించారు. గురువారం హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో వివిధ పార్టీలకు చెందిన నేతలు ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ తీసుకు వస్తానన్నా మార్పు ఏమైందని

మిగతా 2 లో

## తెలంగాణలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

ఎమ్మెల్సీ కవిత డిమాండ్‌ని గుర్తు చేసిన కేటీఆర్

**తెలంగాణలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ కవిత చేసిన డిమాండ్ ని గుర్తు చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. పూలే 197వ జయంతి సందర్భంగా తెలంగాణ భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికోసం పూలే చేసిన కృషిని కొనియాడారు.**



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 11 (తీన్మార్ న్యూస్): కేసీఆర్ ప్రభుత్వం ప్రపంచంలోనే ఎత్తయిన బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తెలంగాణలో ఏర్పాటు చేసిందని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం జ్యోతిరావు పూలే సమున్నత విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు కేటీఆర్. ప్రస్తుతం ఆయన 197వ జయంతిని జరుపుకుంటున్నామని, పూలే 200 జయంతి సందర్భంగా విగ్రహావిష్కరణ జరిగే బాగుంటుందని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పని చేస్తే దేశానికి సేవ చేసిని ఇద్దరు గొప్ప సంఘ సంస్కర్తల భారీ విగ్రహాలు ఉన్న రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు కేటీఆర్. ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయి, ప్రధానులు, ముఖ్యమంత్రులు,

మిగతా 2 లో

## పార్లమెంట్ ఎన్నికల వేళ ఫిరోజ్ ఖాన్ సంచలన వ్యాఖ్యలు

100కోట్లలో కాంగ్రెస్ కు 50శాతం, ఎంఐఎంకు 50శాతం

ఫ్యూచర్ లో ఎంఐఎంతో కాంగ్రెస్ కాంప్రమైజ్ అవుతుందంటూ వాఖ్యలు



.. వివరాలు 2లో

## టెట్ దరఖాస్తులకు సంబంధించి మరో అప్డేట్

అందుబాటులోకి వచ్చిన ఎడిట్ ఆప్షన్




.. వివరాలు 2లో



## ఉచితంగా నీళ్లు ఇవ్వని హొటల్ పై భారీగా ఫైన్

కస్టమర్ పిర్యాదుతో కన్స్యూమర్ కమిషన్ నిర్ణయం

ప్రతీ హొటల్, రెస్టారెంట్లో ఉచితంగా నీళ్లు అందించాల్సిందే

**ఎప్పుడైనా ఏదైనా రెస్టారెంట్, హొటల్‌కు భోజనానికి వెళ్లినప్పుడు అక్కడి సిబ్బంది భోజనం వడ్డించి మగ్గులో నీళ్లు ఇచ్చేవారు. కానీ ఇప్పుడా పరిస్థితి కనిపించడం లేదు. కాలానుగుణంగా ఈ ట్రెండ్ మారిపోయింది. మగ్గులో ఉచితంగా నీళ్లు ఇవ్వకుండా పాకేజ్డ్ వాటర్ బాటిల్స్ అందిస్తున్నారు. ఐతే అది ఉచితం కాదు. దానికి డబ్బులు చెల్లించాల్సిందే.**

హైదరాబాద్, ఏప్రిల్ 11 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ మాత్రమే కాదు అన్ని చోట్లా చాలా వరకు హొటల్స్‌లు ఇలానే వ్యవహరిస్తున్నాయి. కాని వాస్తవానికి ప్రతి హొటల్ కూడా ఉచితంగా వాటర్ ఇవ్వాలి. దానికి డబ్బులు తీసుకోకూడదు. ఒకవేళ కస్టమర్ కోరితేనే ప్యాకేజ్డ్ వాటర్ బాటిల్ ఇవ్వాలి. అది కూడా ఎమ్మార్పీకే అందించాలి. కానీ ఎక్కడా ఈ నిబంధనను పాటించడం లేదు. తాజాగా

మిగతా 2 లో

## స్థానిక ఎన్నికలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం

*లోక్‌సభ ఎన్నికలు ముగిసాకే జరగనున్న స్థానిక ఎన్నికలు*

హైదరాబాద్, ఏప్రిల్ 11 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన విషయం తెలిసిందే. అన్ని పార్టీలు అభ్యర్థులను ప్రకటించారు. ఎన్నికల వేళ రాష్ట్రంలో ప్రచారం జోరుగా సాగుతోంది. గెలుపు పై ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికలు ముగియగానే తెలంగాణలో మరో ఎన్నికల సమరం మొదలవుతుందని వార్తలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తాయని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ నేతలతో వెల్లడించారు. గ్రామ సర్పంచ్, %వీుజ,్గాజ%, మండల, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్లకు ఎన్నికలు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సీఎం రేవంత్ తెలిపారు. ఇక స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయితే నాలుగేళ్లపాటు రాష్ట్రంలో ఏ ఎన్నికలు ఉండవు. దీంతో పూర్తిగా అభివృద్ధి పనులపై దృష్టి సారించే అవకాశం ప్రభుత్వానికి ఉంటుందని సీఎం చెప్పినట్లు సమాచారం. అంతేకాదు స్థానిక సంస్థలకు పోటీ చేయాలనుకునే నాయకులు, కార్యకర్తలు ఈ లోక్‌సభ ఎన్నికల్లో కష్టపడి పనిచేసి, పార్టీని గెలిపిస్తే వారికి పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందన్నారు. జూన్ 04న పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వెల్లడి కాగా అదే వారంలో నోటిఫికేషన్, జూన్ చివరి నాటికి ఎన్నికలు నిర్వహించనున్నట్లు సమాచారం.

## నిరక్షరాస్యులపై ఫోకస్

**మొదటి పేజీ తరువాయి**

డీఈవోలు, క్షేత్రస్థాయిలో విద్యాశాఖలో పనిచేసే టీచర్లు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారు. ఉన్నత పాఠశాలలు కేంద్రంగా ఆయా పాఠశాల పరిధిలో అక్షరాస్యతా పెంపు కార్యక్రమాలను అమలుచేస్తారు. ఒక పాఠశాల హెచ్‌ఎం లిట్రసీ సూపర్‌వైజర్‌గా, ఇద్దరు టీచర్లల్లో ఒకరు లిట్రసీ టీచర్‌గా, మరొకరు సర్వేయర్‌గా బాధ్యతలు నిర్వహిస్తారు. ఆయా టీచర్ల ఎంపికకు విద్యాశాఖ కసరత్తు చేస్తున్నది. ఈ ప్రక్రియ పూర్తికాగానే, ఎన్నికల కోడ్ ముగియగానే న్యూ ఇండియా లిట్రసీ ప్రోగ్రామ్ ను అమలుచేస్తారు.

## కాంగ్రెస్ పార్టీ, ఎంఐఎంలవి కుమ్మక్కు రాజకీయాలు

**మొదటి పేజీ తరువాయి**

ప్రశ్నించారు. ప్రజల జీవితాల్లో మార్పు రాలేదు కానీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లో మార్పు వచ్చిందని ఆయన వ్యంగ్యంగా అన్నారు. మతాన్ని అడ్డం పెట్టుకొని ఎంఐఎం రాజకీయాలు చేస్తుందంటూ మండిపడ్డారు. తెలంగాణలో హిందూ వ్యతిరేక ద్వేషాన్ని రగిలిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ, ఎంఐఎంలు హైదరాబాద్ అభివృద్ధిని గాలికొదిలేశాయని చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కొత్త నాటకానికి తెర తీశాయన్నారు. ఓట్లు కోసం కాంగ్రెస్, ఎంఐఎం, బీఆర్ఎస్ ఎంతకైనా దిగజారతాయంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల వేళ తెలంగాణలో వివిధ పార్టీల నుంచి బీజేపీలోకి చేరికలు వెల్లువెత్తాయి. ఈ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకుంటుందని ఇప్పటికే పలు సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. అలాగే తెలంగాణ బీజేపీ భారీగా లోక్‌సభ స్థానాలు గెలుచుకొంటుందని ఇప్పటికే ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. అదీకాక ఈ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. మరోవైపు ఇదే ఎన్నికల్లో తమ ఎంపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. అలాంటి వేళ తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో ఏ పార్టీకి ప్రజలు ఓటు వేసి అత్యధిక స్థానాలు కట్టబెడతారనే అంశం చిక్కపట్టకుండా ఉందనే ఓ చర్చ సైతం పొలిటికల్ సర్కిల్‌లో సాగుతోంది.

## తెలంగాణలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

**మొదటి పేజీ తరువాయి**

మంత్రులు వస్తుంటారు పోతుంటారు కానీ సంఘ సంస్కర్తలు మాత్రం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని చెప్పారు కేటీఆర్. జ్యోతిరావు పూలే స్ఫూర్తితో తెలంగాణలో అనేక గొప్ప పథకాలను కేసీఆర్ ప్రారంభించారన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ గురించి తాము మాట్లాడినప్పుడల్లా డెవలప్డ్ స్కిల్ గురించి కూడా ఆలోచించాలని కేసీఆర్ తమకు చెప్పేవారని గుర్తు చేసుకున్నారు. అందుకే బీసీ వర్గాలకోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం వినూత్న పథకాలను అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ అంటూ ఎన్నికల ముందు హడావిడి చేసిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం ఆ హామీలను మరచిపోయిందని విమర్శించారు కేటీఆర్. బీసీ సబ్ ప్లాన్ కూడా అమలు చేయాలన్నారు. నిర్మాణాత్మక ప్రతిపక్షంగా తాము ప్రభుత్వానికి సూచనలు చేస్తున్నామని, వారు సహృదయంతో స్వీకరించాలన్నారు కేటీఆర్.

## పార్లమెంట్ ఎన్నికల వేళ ఫిరోజ్ ఖాన్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, ఏప్రిల్ 11 (తీన్మార్ న్యూస్)::పార్లమెంట్ ఎన్నికల వేళ హైదరాబాద్ కాంగ్రెస్ నేత ఫిరోజ్ ఖాన్ మరో సారి సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం ఓ మీడియాలో ఛానెల్‌తో ఆయన మాట్లాడారు. నాంపల్లిలో డెవలప్‌మెంట్ చేయమని సీఎం రేవంత్ రెడ్డి రూ.10కోట్లు ఇచ్చాడన్నారు. అయితే దాంట్లో మాకు 50శాతం, ఎంఐఎంకు 50 శాతం వస్తుందని జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారని కీలక వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి చాలా ఇండికేషన్స్‌తో ఫ్యూచర్ లో ఎంఐఎంతో కాంగ్రెస్ కాంప్రమైజ్ అయితదని ఓ పార్టీ వర్కర్ గా తనకు అర్థమవుతోందన్నారు. ఇక, ఎంఐఎంతో పొత్తుల అంశంపై ఆయన వరుసగా చేస్తున్న కామెంట్స్ సొంత పార్టీతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమవుతోంది.

## టెట్ దరఖాస్తులకు సంబంధించి మరో అప్డేట్

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 11 (తీన్మార్ న్యూస్): ఉపాధ్యాయ నియామకాల విషయంలో ఎంతో కీలకంగా వ్యవహరిస్తున్న తెలంగాణ ప్రభుత్వం టెట్ దరఖాస్తులకు సంబంధించి మరో అప్ డేట్ ఇచ్చింది. మార్చి 27వ తేదీ నుంచి తెలంగాణ టెట్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించిన విద్యాశాఖ మొదట దరఖాస్తులు సమర్పించడానికి గడువు తేదీ ఏప్రిల్ 10గా నిర్ణయించి మళ్ళీ ఆ గడువు పెంచారు. గడువును మరో 10 రోజులు పొడిగిస్తూ ఏప్రిల్ 20 తేదీ వరకు టెట్ దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. ఈ క్రమంలోనే తాజాగా ఇప్పటికే టెట్ అప్లై చేసిన వారికోసం ఎడిట్ ఆప్షన్ అందుబాటులోకి తీసుకొచ్చారు. మీరు ఇప్పటికే సమర్పించిన దరఖాస్తులో ఏమైనా తప్పులు ఉంటే సవరించుకునే అవకాశాన్ని కల్పిస్తూ వెబ్ సైట్ లో ఎడిట్ ఆప్షన్ అందుబాటులోకి తెచ్చారు. గురువారం నుంచి ఈ ఆప్షన్ ఓపెన్ అవుతోంది. కాకపోతే ఈ అవకాశం ఒక్కసారి మాత్రమే ఇచ్చారు. అంటే మీ అప్లికేషన్ ఒక్కసారి గనక ఎడిట్ చేసి సబ్మిట్ చేస్తే మళ్లీ ఎడిట్ చేసుకునే అవకాశం ఉండదన్నమాట. మీ మీ అప్లికేషన్ ఎడిట్ చేసుకోవడానికి ముందుగా %ష్ట్రజూం://ంష్ట్రశీశీశ్రీవఎబ్.వశ్రీఖఅస్త్రుఖఝ.స్త్రశీజ.అఅ% వెబ్ సైట్ విజిట్ చేసి,హోం పేజీలో %జుఎత్ -ాజూజూశ్రీఅఝ్ఱశీఅ% అనే ఆప్షన్ పై క్లిక్ చేయాలి. అక్కడ %జీశీబతీఝశ్రీ చీబఎవతీ/ఖఎవత్ =వటవతీవఅవ ×ఆ% మరియు %ఱఞవ శీట దీఱతీష్ట్ర% ను ఎంట్రీ చేసి సబ్మిట్ చేయాలి. అప్పుడు మీ అప్లికేషన్ ఓపెన్ అవుతుంది. అందులో మీ వివరాలను ఎడిట్ చేసుకోవచ్చు. చివరగా సబ్మిట్ చేస్తే మీ అప్లికేషన్ ఎడిట్ పూర్తి అవుతుంది. కాగా %ఱజు% పరీక్షలు మే 20వ తేదీన మొదలై జూన్ 3వ తేదీ వరకు జరుగుతాయని విద్యాశాఖ తెలిపింది. ఈ సారి ఆన్‌లైన్ విధానంలో టెట్ పరీక్ష జరగనుండటం విశేషం. తెలంగాణ టెట్‌కి సంబంధించి ఎలాంటి సందేహాలున్నా **70757 01768, 70757 01784** నంబర్లను సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు.

## హైదరాబాద్ నగరంలో ఘనంగా రంజాన్ వేడుకలు

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 11 (తీన్మార్ న్యూస్): ముస్లింల పవిత్ర పండగ రంజాన్ ఏప్రిల్ 11వ తేదీ గురువారం రంజాన్ పండుగ సందర్భంగా హైదరాబాద్ నగరంలో ముస్లింలు ఘనంగా వేడుకలు జరుపుకుంటున్నారు. ఈ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈదుల్ ఫితర్ పురస్కరించుకుని హైదరాబాద్ లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఇంటికి వెళ్లారు సీఎం రేవంత్ రెడ్డి, సికింద్రాబాద్ లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ కుటుంబ సభ్యులు సీఎం రేవంత్ కు ఘన స్వాగతం పలికారు. అక్కడ షబ్బీర్ అలీ, ఇతర ముస్లిం పెద్దలకు సీఎం పండుగ శుభాకాంక్షలు చెప్పారు సీఎం. వేడుకల్లో భాగంగా అందరితో కలిసి విందు ఆరగించారు సీఎం రేవంత్ రెడ్డి. అనంతరం %జవీ% రేవంత్ రెడ్డి ఢిల్లీ బయల్దేరి వెళ్లారు. సాయంత్రం హస్తినలో ఏఐసిసి ముఖ్య నేతలతో భేటీకానున్నారు రేవంత్. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 3 ఎంపీ సీట్లలో అభ్యర్థుల ఖరారుపై ఢిల్లీ పెద్దలతో డిస్కస్ చేయనున్నారు. మొత్తం 17 స్థానాలకు ఇప్పటివరకు 14 సీట్లలో అభ్యర్థులను ప్రకటించింది హైకమాండ్. ఇక ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్ సీట్లలో అభ్యర్థుల ఎంపికపై పార్టీ లీడర్లతో రేవంత్ చర్చిస్తారని తెలుస్తోంది.

# సైనిక స్కూళ్ల ప్రైవేటీకరణను వ్యతిరేకస్తూ రాష్ట్రపతికి ఖర్గే లేఖ

## ప్రైవేటీకరణను, ఎంఓయులను రద్దు చేయాలని కోరిన ఖర్గే




న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 11 (తీన్మార్ న్యూస్): దేశవ్యాప్తంగా సైనిక స్కూళ్లను ప్రైవేటుపరం చేయాలనే కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బుధవారం ఒక లేఖ రాశారు. సైనిక స్కూళ్ల ప్రైవేటీకరణ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని, ఇందుకు సంబంధించి చేసుకున్న ఎంఓయు లను రద్దు చేయాలని కోరారు.

**ఖర్గే లేఖ సారాంశం**

పక్షపాత రాజకీయాలకు దూరంగా సాయుధ బలగాలను సెపరేట్‌గా ఉంచడం భారత ప్రజాస్వామ్యంలో చిరకాలంగా అనుసరిస్తున్న సంప్రదాయమని, దీనిని కేంద్ర ప్రభుత్వం ఉల్లంఘించిందని ఖర్గే తన రెండు పేజీల లేఖలో ఆరోపించారు. ఒక సంస్థ తరువాత మరో సంస్థను బలహీనపరుస్తూ, ఆర్ఎస్ఎస్ గ్రాండ్ వ్యూహంలో భాగంగా సాయుధ బలగాల సహజ స్వభావాన్ని, నైతికతను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారు. ఇది సైనిక స్కూళ్ల జాతీయ స్వభావాన్నే దెబ్బతీయనుంది అని ఖర్గే తెలిపారు. జాతీయ ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని ఈ ప్రైవేటీకరణ విధానాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని, ఎంఓయూలు చెల్లనివిగా ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ కోరుతోందని అన్నారు. జాతికి సేవలందించడంలో సాయుధ బలగాల స్కూళ్లకు ప్రత్యేక గౌరవం, విశిష్టత ఉన్నాయని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పీపీపీ మోడల్ కింద ప్రైవేట్ స్కూళ్ల ప్రైవేటీకరణ జరుగుతున్నట్టు ఆర్టీఐ రిప్లయ్ ఆధారిత ఇన్వెస్టిగేషన్ రిపోర్ట్ ఆధారంగా తమకు తెలియవచ్చిందని ఖర్గే తన లేఖలో రాష్ట్రపతి దృష్టికి తెచ్చారు. ప్రస్తుతం 62 శాతం సైనిక స్కూళ్లు బీజేపీ-ఆర్ఎస్ఎస్ లీడర్లు సొంతం చేసుకున్నట్టు తెలుస్తోందన్నారు. ఈ చర్య నేషనల్ అకాడమీ, ఇండియన్ నేవల్ అకాడమీలకు కేడెట్లను పంపడంలో కీలక పాత్ర పోషిస్తున్న సైనిక స్కూళ్ల స్వతంత్రతను దెబ్బతీయడమే అవుతుందని ఆయన పేర్కొన్నారు. 1961లో భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఈ సైనిక స్కూళ్లను ఏర్పాటు చేశారని, అప్పటి నుంచి మిలటరీ లీడర్‌షిప్, ఎక్సలెన్స్‌కు మారుపేరుగా సైనిక స్కూళ్లు నిలుస్తున్నాయన్నారు. రక్షణ మంత్రిత్వ శాఖ కింద అటానమస్ బాడీగా ఉన్న సైనిక్ స్కూల్స్ సొసైటీ ఆధ్వర్యంలో దేశంలోని 33 సైనిక స్కూళ్లు పూర్తిగా గవర్నమెంట్-ఫండెడ్ ఇన్‌స్టిట్యూషన్లుగా నడుస్తున్నాయని తన లేఖలో ఖర్గే వివరించారు.

## కవితను అరెస్ట్ సీబీఐ అధికారులు

**మొదటి పేజీ తరువాయి**

కొన్ని గంటల పాటు విచారించిన అనంతరం కవితను అదుపులోకి తీసుకున్నారు. తీహార్ జైలులోనే ఈ విచారణ కొనసాగింది. అక్కడే ఆమెను అరెస్ట్ చేశారు సీబీఐ అధికారులు. కవితను విచారించడానికి అనుమతి ఇవ్వాలంటూ కొద్దిరోజుల కిందటే సీబీఐ అధికారులు దాఖలు చేసుకున్న పిటీషన్‌పై సానుకూలంగా స్పందించింది ఢిల్లీ రోస్ అవెన్యూ న్యాయస్థానం. విచారణకు అనుమతి ఇచ్చింది. ఢిల్లీ మద్యం పాలసీలో సీబీఐ అధికారులు అడిగిన పలు ప్రశ్నలకు కవిత నుంచి సరైన, సంతృప్తికర సమాధానం లభించకపోవడం వల్లే అరెస్ట్ చేశారని తెలుస్తోంది. మద్యం పాలసీ కేసులో కిందటి నెల 15వ తేదీన ఈడీ అధికారులు ఆమెను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఢిల్లీ రోస్ అవెన్యూ న్యాయస్థానం ముందు ఆమెను హాజరుపర్చాగా జ్యుడీషియల్ కస్టడీకి తరలిస్తూ ఆదేశాలు ఇచ్చారు న్యాయమూర్తులు. మూడుసార్లు ఆమె కస్టడీని పొడిగించారు. ఈ నెల 23వ తేదీ వరకు జ్యుడీషియల్ కస్టడీలో కొనసాగాల్సి ఉంది. ఢిల్లీ మద్యం కుంభకోణంలో కవిత మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు సాక్ష్యాధారాలను సేకరిస్తోన్నామని, ఆమె నుంచి మరింత సమాచారాన్ని రాబట్టుకోవాల్సి ఉందని న్యాయస్థానానికి వివరించారు ఈడీ అధికారులు. ఇదే కేసులో సీబీఐ సైతం కవిత కస్టడీని కోరుతూ పిటీషన్ దాఖలు చేసిందని ఈడీ తరఫు న్యాయవాది గుర్తు చేశారు. దీన్ని బట్టి చూస్తే ఈ కేసు తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. సమాజంలో పలుకుబడి ఉన్న నాయకురాలు కావడం వల్ల కవితకు బెయిల్ మంజూరు చేస్తే- సాక్ష్యులను ప్రభావితం చేయగలరని ఈడీ తరఫు న్యాయవాది వాదించారు. సాక్ష్యాధారాలను ట్యాంపర్ చేసే అవకాశాలు లేకపోలేదని చెప్పారు. అందుకే మరో 14 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీ కావాలని కోరారు.

**మరోసారి కోర్టును ఆశ్రయించనున్న ఎమ్మెల్సీ కవిత**

**సీబీఐ అరెస్ట్ చేయడాన్ని ఖండించిన కవిత**

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 11 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ నేత కవిత మరోసారి కోర్టును ఆశ్రయించాలని నిర్ణయించుకున్నది. ఎలాంటి నోటీసు ఇవ్వకుండా తనను సీబీఐ అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించింది. తరపు తరపు న్యాయవాది మోహిత్ రావు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు. అత్యవసరంగా తమ పిటిషన్‌ను విచారించాలని ఈ సందర్భంగా కోర్టును కోరనున్నారు. కాగా, ఢిల్లీ లిక్కర్ కుంభకోణం కేసులో అరెస్ట్ అయిన కవిత ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్నారు. జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న ఆమెను గురువారం సీబీఐ అధికారులు అరెస్టు చేశారు. శుక్రవారం కవితను రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపర్చనున్నారు. తీహార్ జైలులో ఏప్రిల్ 6న కవితను సీబీఐ అధికారులు ప్రశ్నించారు. అయితే, విచారణకు సహకరించకపోవటంతో, ఆమెకు వ్యతిరేకంగా ఆధారాలు ఉండటంతో కవితను సీబీఐ అధికారులు అరెస్టు చేశారు. మరోవైపు లిక్కర్ స్కాం కేసులో ఈడీ అధికారులు మార్చి 15న ఎమ్మెల్సీ కవిత అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

## ఉచితంగా నీళ్లు ఇవ్వని హెూటల్ పై భారీగా ఫైన్

**మొదటి పేజీ తరువాయి**



సికింద్రాబాద్‌కు చెందిన ఓ వ్యక్తికి ఓ ప్రముఖ హెూటల్‌లో చేదు అనుభవం ఎదురయింది. ఆ తర్వాత ఆయన కన్జూమర్ డిస్ప్యూట్స్ రిడ్రెస్సల్ కమిషన్‌ను ఆశ్రయించడంతో హెూటల్ కు భారీగా జరిమానా పడింది. సికింద్రాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి సీబీఐ కాలనీలోని ఐటీఎల్‌యూ రెస్టారెంట్‌కు వెళ్లారు. అక్కడ భోజనం ఆర్డర్ చేశారు. ఐతే ఆయనకు ప్లాస్టిక్ ప్యాకేజ్డ్ వాటర్ బాటిల్‌లో నీరు తాగే అలవాటు లేదు. దాంతో వాటర్ బాటిల్ కొనుక్కోకుండా కాంప్లిమెంటరీ డ్రింకింగ్ వాటర్ అడిగారు. కానీ అందుకు హెూటల్ సిబ్బంది నిరాకరించారు. ఫ్రీ వాటర్ ఇవ్వలేమని డబ్బులు పెట్టి బాటర్ బాటిల్ కొనాల్సిందేనని స్పష్టం చేశారు. చేసేదేం లేక తప్పనిసరి పరిస్థితుల్లో వాటర్ బాటిల్స్ కొనాల్సి వచ్చింది. అది కూడా రెస్టారెండ్ సొంత లేబుల్ ఉన్న వాటర్ బాటిల్. 500 ఎంఎల్ ధర రూ.50. రెండు వంటకాలు, ఒక బాటిల్ కలిపి మొత్తం రూ.630 బిల్లు వేశారు. దానిపై 31.50 సర్వీస్ చార్జి కూడా వేశారు. అంతేకాదు 5శాతం సీజీఎస్టీ, ఎస్జీఎస్టీ కూడా విధించారు. మొత్తం 695 రూపాయల బిల్లు ఆయన చేతిలో పెట్టారు. హెూటల్‌లో బిల్లు కట్టిన సదరు కస్టమర్ తర్వాత ఈ ఇష్యూను హైదరాబాద్‌లోని జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్-%×××%కు తీసుకెళ్లారు. ఆయన ఫిర్యాదుపై విచారించిన కమిషన్ రెస్టారెంట్‌కు బిగ్ షాకిచ్చింది. కాంప్లిమెంటరీ డ్రింకింగ్ వాటర్ అందించడంలో విఫలమవడంతో పాటు అన్యాయంగా సర్వీస్ ఛార్జీలు విధించినందుకు కస్టమర్‌కు రూ.5,000 పరిహారం ఇవ్వాలని ఆదేశించింది. %+ూ%తో పాటు సర్వీస్ ఛార్జీని మొత్తం రూ. 33 తిరిగి చెల్లించాలని స్పష్టం చేసింది. వెయ్యి రూపాయల పిటిషన్ ఖర్చుతో పాటు బాధిత కస్టమర్‌కు రూ. 5,000 పరిహారాన్ని 45 రోజుల్లోగా ఇవ్వాలని ఆదేశాలు జారీచేసింది. %+ఎవీజ% పరిధిలోని అన్ని హెూటళ్లు, రెస్టారెంట్లులో శుద్ధి చేసిన నీటిని ఉచితంగా అందించాలి. ఒకవేళ బాటిల్ వాటర్ అడిగితే ఎమ్మార్పీ ధరక అందించాలని తెలంగాణ ప్రభుత్వ %హీూడఖణ% విభాగం 2023లో రూల్ తీసుకొచ్చింది. రెస్టారెంట్‌కు వచ్చే కస్టమర్ల ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా అందరికీ సురక్షితమైన త్రాగునీటిని అందించడం దీని లక్ష్యం. కానీ కొన్ని రెస్టారెంట్లు మాత్రం ఉచితంగా నీరు ఇవ్వకుండా వాటర్ బాటిళ్ల రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నాయి.

## తెలంగాణలో వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు యోచనలో ప్రభుత్వం



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 11 (తీన్మార్ న్యూస్): ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం అమలులో ఉన్నటువంటి వాలంటీర్ వ్యవస్థను తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధం అవుతున్నట్లు సమాచారం. పార్లమెంటు ఎన్నికల తర్వాత దాదాపు 36,000 మంది వాలంటీర్లను నియమించబోతున్నట్లు సమాచారం. వీరిని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన కార్యక్రమాలను ప్రచారం చేయడమే కాకుండా లబ్ధిదారులకు సామాజిక భద్రతా పింఛన్లు, ఇతర సంక్షేమ ప్రయోజనాలను పంపిణీ చేయడం వంటి బాధ్యతలు అప్పగించనున్నారు. ఈ వాలంటీర్లకు గౌరవ వేతనం ప్రభుత్వం చెల్లించనుంది. భువనగిరి పార్లమెంటరీ నియోజకవర్గంలో లోక్‌సభ ఎన్నికలను ఎదుర్కొనేందుకు పార్టీ సన్నద్ధతపై చర్చించేందుకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన నివాసంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నేతలకు తన ప్రణాళికలను వెల్లడించినట్లు సమాచారం. మునుగోడు ఎమ్మెల్యేల ఇంట్లో జరిగిన ఈ సమావేశానికి పార్టీ అభ్యర్థిగా ఉన్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డితో పాటు పార్టీ ముఖ్య నేతలు హాజరయ్యారు. రాజగోపాల్ రెడ్డి సతీమణి లక్ష్మి ఈ టిక్కెట్టును బలంగా ఆశించారు, అయితే ముఖ్యమంత్రికి సన్నిహితుడైన కిరణ్ కుమార్ రెడ్డికి టిక్కెట్ ఇచ్చారు. ప్రతిభావంతులైన పార్టీ కార్యకర్తలను గుర్తించి, వారికి వాలంటీర్ ఉద్యోగాన్ని అప్పగించడం ద్వారా, ప్రభుత్వం సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాలను అట్టడుగు స్థాయికి సులభంగా చేరవేయవచ్చు. సామాజిక భద్రతా పింఛన్లు మరియు ప్రజలకు వచ్చే ఇతర ప్రయోజనాలను పంపిణీ చేయడానికి కూడా ముసాయిదా రూపొందించబడుతుంది అని వర్గాలు తెలిపాయి.

## జనగామ వ్యవసాయ మార్కెట్ ఘటనపై సీఎం సీరియస్

### మోసం చేసేందుకు ప్రయత్నించిన ట్రేడర్లపై కేసులు పెట్టాలని ఆదేశాలు

### మార్కెట్ కార్యదర్శిని సస్పెండ్ చేయలంటూ ఆదేశించిన అడిషనల్ కలెక్టర్

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 11 (తీన్మార్ న్యూస్): జనగామ వ్యవసాయ మార్కెట్ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. రైతులను మోసం చేసేందుకు ప్రయత్నించిన నలుగురు ట్రేడర్లపై కేసులు పెట్టాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. రైతుల కష్టాన్ని ఎవరైనా మార్కెట్ కమిటీ అధికారులు వ్యాపారులతో కుమ్మక్కై తక్కువ చేసే ప్రయత్నం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రైతులను మోసం చేయడానికి ప్రయత్నించిన నలుగురు ట్రేడర్లపై క్రిమినల్ కేసులు పెట్టాలని మార్కెట్ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని ఆదేశించిన అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ కు అభినందనలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అధికారులందరూ ధాన్యం కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని కోరారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# మోడీ మబ్బులో ఉత్తర భారతం

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ దేశ వ్యాప్తంగా భిన్న వర్గాల నుండి మోడీ పదేళ్ల పాలనపై విశ్లేషణ ఎక్కువైతున్నది. ఆయన పాలన కొనసాగాలని కోరేవాళ్లకన్నా మరో ఐదేళ్లు ఆయనే ప్రధానిగా ఉంటే దేశంలో సామాజిక న్యాయం, రాజ్యాంగ భద్రత ఇంకెంత దెబ్బ తింటాయో, నచ్చనివారిపై వ్యవస్థల దుర్వినియోగం ఎలా విరుచుకుపడుతుందో అనే బెంగ వాటిలో ప్రస్ఫుటమవుతోంది. నిజానికి ప్రస్తుతం బిజెపి ఏలుబడి గురించి ఉన్నదున్నట్లుగా రాసే పత్రికలు తక్కువే. మోడీకి దాసోహమైన పత్రికల నుండి, టివి ఛానళ్ల నుండి వెళ్లిపోయిన రాజకీయ విశ్లేషకులు సొంతంగా యూ ట్యూబ్ ఛానళ్లు తెరిచి తమ ఘోషను వినిపిస్తున్నారు. బెదిరింపులకు, కేసులకు లొంగకుండా తమ అభిప్రాయాలను వ్యక్తపరుస్తున్న వారి సాహసానికి సలాం కొట్టాల్సిందే. అయితే అవి సామాన్యుల దాకా చేరవు. ఓట్లపై వాటి ప్రభావం తక్కువే ఉంటుంది. దక్షిణ భారతంలో కాషాయ పాలన లేనందున ఇక్కడి ప్రభుత్వాలు పత్రికలకు కాస్త నోరు విప్పే అవకాశాన్ని ఇస్తున్నాయి. తెలుగు పత్రికలు చాలా మట్టుకు ప్రాంతీయ పార్టీలకు వత్తాసుగా నిలుస్తున్నా జాతీయ స్థాయిలో బిజెపి, కాంగ్రెస్‌లపై విమర్శలకు అడ్డేమీ చెప్పడం లేదు. అయితే దేశ వ్యాప్తంగా వెళ్లే ఇంగ్లీషు పత్రికలు, వాటి ఆన్‌లైన్ ఎడిషన్లు, ఇంగ్లీషు, హిందీ ఛానళ్లు బహిరంగంగా మోడీ భజన చేస్తున్నాయని తెలుస్తోంది. కొన్ని యూ ట్యూబ్ ఛానళ్లలో మోడీ పాలనపై వాస్తవిక సామాజిక విశ్లేషణ జరుగుతుండగా ప్రధాన మీడియాలో మాత్రం పెద్ద సంఖ్యలో ఆయనకు అనుకూలంగా మాట్లాడేవారిని పిలిపించి వ్యతిరేకంగా మాట్లాడే గొంతులను నొక్కేలా, ఎద్దేవా చేసేలా కార్యక్రమాలను నిర్మిస్తున్నారు. ఈ రకంగా చూస్తే మోడీ మూడోసారి ప్రధాని పీఠంపై కూచోగానే దేశంలో భారీ మార్పులు జరిగే అవకాశం కనబడుతోంది. అంబేద్కర్‌కు దండం పెడుతూనే రాజ్యాంగాన్ని మార్చే చట్టాలు వచ్చేట్లున్నాయి. భిన్న సామాజిక వర్గాల అభ్యున్నతికి రాజ్యాంగం ప్రసాదించిన రిజర్వేషన్లు పలుచబడేలా 10% ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు ప్రవేశపెట్టినా ఎదిరించినవారు లేరు. ముస్లిం తదితర మైనారిటీల పట్ల బిజెపి నేతలు, కార్యకర్తలు బహిరంగంగా విమర్శలకు తెగబడుతున్నారు. హిందూ మతంలోని వర్ణ వ్యవస్థను పెంచి పోషించి దళిత, ఆదివాసీ, నిమ్నవర్గాలను అడుక్కి నెట్టేసి అగ్ర వర్ణాలకు ఊడిగం చేయించే ప్రమాదం ఉంది. వామ పక్షీయులకు, హేతువాదులకు రక్షణ కరువవుతున్నది. నిజానికి ఏ మతం అయినా ఆయా జాతిలో ఉన్న ఉన్నత వర్గాలకే మేలు చేస్తోంది అనేది చారిత్రిక సత్యం. ఏ కాలంలోనైనా మతం వల్ల రాజులైన క్షత్రియులు, మంత్రులైన బ్రాహ్మలు తప్ప మరే వర్గాలు బాగుపడకపోగా అవి ఎన్నో కష్టనష్టాలు అనుభవించాయి. ఉత్తరభారతంలో ఉన్నంతగా మతమౌఢ్యం దక్షిణాన లేదు. అందుకే బిజెపి ఉచ్చులో వారు పడడం లేదు. అయితే పరిస్థితి ఎలా ఉందంటే దక్షిణ భారత, మైనారిటీల ఓట్లు బిజెపి గెలుపును అడ్డుకోలేవు. మైనారిటీలకు వారు సీట్లు ఇవ్వరు, వారి ఓట్లను ఆశించరు. ఇందువల్ల బిజెపి కోల్పోయేదేమీ లేదు. ఇక దక్షిణ రాష్ట్రాల విషయానికొస్తే గత ఎన్నికల్లో కర్ణాటకలో 25, తెలంగాణాలో 4 చోట్ల తప్ప మిగితా 3 రాష్ట్రాల్లో బిజెపి ఖాతా తెరవలేదు. ఈసారి కర్ణాటకలో కాంగ్రెస్ పాలన ఉన్నందున మళ్ళీ అన్ని సీట్లు రాకపోవచ్చు. ఇక్కడ తేలేదేమిటంటే బిజెపి గెలుపోటములపై దక్షిణాది ప్రభావం శూన్యం. దేశ వ్యాప్తంగా మేము విస్తరించామని బిజెపి చెప్పుకోవడానికే మాత్రమే ఇక్కడి సీట్లు పనికొస్తాయి. సెక్యులర్ విధానాల విషయంలో బిజెపికి ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్‌ను ఎంచుకోవచ్చు. అయితే గత ఎన్నికల్లో 52 సీట్లకే పరిమితమైన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఏ మేరకు కోలుకుంటుందో చెప్పలేము. పై సంఖ్యలో సగం దక్షిణాది పుణ్యమే. ఈసారి కూడా అదే పరిస్థితి ఉండొచ్చు. నెహ్రూ కాలం నుండి జాతీయ కాంగ్రెస్‌ని మోడీ నోటికొచ్చినట్లు తీసేసి మాట్లాడుతున్నా ఆయన మాటలకు దీటుగా సమాధానం ఇచ్చే సత్తా ఆ పార్టీలో ఎవరికీ లేదు. సంఖ్యా బలం, పద చాతుర్యంతో మెండుగా ఉన్న మోడీ నిండు సభలో కాంగ్రెస్‌ను కడిగేస్తుంటే ఆ పార్టీ నాయకుల ఎదుర్కోలేకపోయారు. మతమే ఆయన బలం. హిందూ దేవతలను, సంప్రదాయాలను ఉటంకిస్తూ ఓటర్ల మనసులో 'మన పార్టీ బిజెపి' అన్నరీతిలో బలమైన ముద్ర వేస్తున్నారు. అలా హిందువుల్లో సగానికి పైగా ఉన్న బహుజన వర్గాలను కూడా భక్తి, ముక్తి మార్గాల పేరుతో తమ బుట్టిలో వేసుకొని మోడీ ప్రచార యాత్ర నడిపిస్తున్నారు. సున్నితమైన మతం అంశంపై కాంగ్రెస్ నోరు విప్పే పరిస్థితి లేదు. ఎంతో కాలం తమ వెంట నడచిన మైనారిటీ, దళిత వర్గాలను కాంగ్రెస్ ఆకట్టుకోలేక పోతోంది. బిజెపి కేవలం అగ్రవర్ణాల ప్రయోజనమే కోరుతుంది అని, ఆలయాలు, దేవుళ్ళ కన్నా సామాజిక భద్రత ముఖ్యం అని కాంగ్రెస్ ధైర్యంగా చెప్పలేకపోతోంది. హిందువుల్లోని 90% అయిన శ్రామిక, వృత్తి జీవులు మతమాయలో పడిపోయారని ఉత్తర భారత ఓటర్ల ముందు ఘంటాపథంగా ప్రకటించలేకపోతోంది. సామాన్యుల కోసం బిజెపి ఇంతకాలం ఏమి చేసింది, తాము ఏం చేస్తాం అనే స్పష్టతను ఈయడంలో కాంగ్రెస్ విఫలమవుతోంది. ఉత్తరాన పుట్టిన బిజెపి దేశాన్నంతా ఏలుతుంటే దక్షిణాది రాష్ట్రాలు నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. మేధావి వర్గం, మానవ వనరులు, ప్రకృతి అనుకూలత ఉన్నా పారిశ్రామిక అభివృద్ధిలో కేంద్రం సహకరించడం లేదు. ఆ రాష్ట్రాల్లో తన జెండా ఎగుర వేయాలని చిన్న పార్టీలపై కక్ష కట్టింది. 2014 నుండి మోడీ పాలనలో దక్షిణది రాష్ట్రాలు చిక్కులే ఎదుర్కొన్నాయి. పదవులకు భ్రమసి దక్షిణాది పార్టీలు బిజెపితో జత కొడుతున్నాయి. తెలుగు రాష్ట్రాల విభజన చట్టాన్ని సరిగ్గా అమలు చేయకుండా రెండు రాష్ట్రాలకు అన్యాయం చేసింది. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ప్యాకేజీ అని ఆ చట్టంలో ఉన్నా ఆ రాష్ట్రానికి అది కేంద్రం పనే కాదన్నట్లు పక్కన పెట్టేసింది. తెలంగాణ ఏర్పాటును తల్లిని చంపి బిడ్డని బతికించారని మోడీ ఎప్పుడు అంటుంటారు. మొదటి నుంచి తెలంగాణకు నిధుల కేటాయింపులో బిజెపి వివక్ష చూపుతోంది.

గత కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించిన ఓటర్లు ప్రధానిని ఖంగు తినిపించారు. కేరళ అంటే మోడీకి ఎప్పుడు కళ్ళ మంటే. వరుస వరదలతో ఆ రాష్ట్రం కుదేలు అవుతే విదేశీ నిధులు సమకూర్చుకునేందుకు కేంద్రం అనుమతి నిరాకరించింది. తమిళ ప్రజలు ద్రావిడ సంప్రదాయాలను పాటిస్తూ రాముణ్ణి ఎప్పుడు

# ఆధునిక నవయుగ వైతాళికుడు జ్యోతిరావు పూలే

**- నేరేడుచర్ల మండల కేంద్రంలోజ్యోతిరావు పూలే కు ఘన నివాళి**

**- ఆధునిక భారత నవయుగ వైతాళికుడు జ్యోతిరావు పూలే**

**- బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ కన్వీనర్ ధూళిపాళ ధనుంజయ నాయుడు**



నేరేడుచర్ల, ఏప్రిల్ 11(తీన్మార్ న్యూస్): జ్యోతిరావు పూలే 197వ జయంతి కార్యక్రమాన్ని బీసీ సంఘం ఆధ్వర్యంలో నేరేడుచర్ల ప్రధాన కూడలిలో నిర్వహించిన సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి అనంతరం బీసీ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ రెండు శతాబ్దాల క్రితమే అసమానతలు లేని ఒక నూతన సమాజం ఏర్పడాలి అని ఎంతో తపించి తను, తన కుటుంబం నిమ్న వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని, ఆ మహనీయుడు స్ఫూర్తితో ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న విషయాన్నినేటి తరం గమనించి నడుచుకోవాలని, అత్యంత చాందసవాద సాంప్రదాయాలు ఉన్న ఆనాటి దేశ పరిస్థితులను ఎదుర్కొని భారతదేశం ప్రపంచ దేశాల ముందు తల ఎత్తుకొని నిలబడాలంటే అందరికీ విద్య అందుబాటులోకి రావాలని, ముఖ్యంగా సమాజంలో సగభాగమైన మహిళలకు ఏమాత్రం విద్య అందుబాటులో లేని రోజుల్లోనే ఎంతో ముందు చూపుతో బాలికల పాఠశాలలు ఏర్పాటు చేయాలనే సత్సంకల్పంతో ముందుగా తన భార్య సావిత్రిబాయి పూలే కు విద్య నేర్పించి భారతదేశంలో మొట్టమొదటి బాలికల పాఠశాల ఏర్పాటు చేసిన ఘన చరిత్ర జ్యోతిరావు పూలే దంపతులది అని ఆయన గుర్తు చేశారు. బాలికల పాఠశాల ఏర్పాటు చేసిన సందర్భంలో చాందసవాధులు వారిపై భౌతిక దాడులకు తెగబడ్డా ఏమాత్రం వేరవకుండా అనుకొన్న లక్ష్యాన్ని సాధించడాన్ని అందరూ గమనించాలని ఆయన కోరారు.

అణగారిన వర్గాలను అగ్రవర్ణాల నుంచి కాపాడి అమెరికా దేశంలోని నల్లజాతీయుల మాదిరి భారతదేశంలో కూడా అణగారిన వర్గాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉన్నదని గుర్తించి ఆ వర్గాల కోసం భారతదేశంలో మొట్టమొదటిసారిగా గొంతు విప్పిన ధీరుడు అని 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించిన పూలే అగ్రవర్ణాల నుంచి తను అనుభవించిన అవమానాలు భవిష్యత్ తరాలు అనుభవించకూడదని తన జాతి ప్రయోజనాల కోసం అంకితభావంతో పనిచేసి చిరస్మరుడయ్యాడని ఆయన అభిప్రాయపడ్డారు. అణగారిన వర్గాలు రాజ్యాధికారం చేపట్టిననాడే ఈ దేశానికి నిజమైన స్వాతంత్రం సిద్ధించినట్లవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి ఆకారపు వెంకటేశ్వర్లు, రాపోలు నవీన్, మర్రి నాగేశ్వరరావు, బాల వెంకటేశ్వర్లు, చిలక రాజు, శ్రీను, తాళ్లపల్లి రవి, రాచకొండ అజయ్, కర్రీ సతీష్ రెడ్డి, బాదే నాగరాజు, కుంకు శ్రీనివాసరావు, ఎస్కే ఖాదర్, బెల్లంకొండ గోవిందు గౌడ్, ముత్యాల భాస్కర్, తాళ్లూరి రమేష్, సతీష్, కొమరాజు వెంకట్, రావుల సత్యం, అంబటి నాగేశ్వరరావు, గోపిశెట్టి సతీష్, కుమార్ గౌడ్, గాజుల పున్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాష్ట్రస్థాయిలో వనపర్తికి ప్రత్యేక గుర్తింపునకు కృషి

**- ఎమ్మెల్యే మేఘారెడ్డి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి**




వనపర్తి నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 11(తీన్మార్ న్యూస్): రాష్ట్ర స్థాయిలో వనపర్తి నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి లు పేర్కొన్నారు. వనపర్తి జిల్లా, పెద్దమందడి మండలం, దొడగుంటపల్లి గ్రామంలో కీర్తిశేషులు కుప్పిరెడ్డి చంద్రారెడ్డి స్మారకార్థం గ్రామ సర్పంచ్ వరలక్ష్మి, కుమారులు అశోక్ రెడ్డి, ప్రేమ్ కుమార్ రెడ్డి, సహకారంతో గత తొమ్మిది రోజులుగా నిర్వహించిన ఓపెన్ టు ఆల్ క్రికెట్ పోటీలలో గెలుపొందిన విజేతలకు గురువారం బహుమతి ప్రధానం సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గాన్ని క్రీడల్లో అన్ని రకాలుగా అభివృద్ధి చెందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.గత తొమ్మిది రోజులుగా నిర్వహించిన ఈ క్రీడా పోటీలలో 30 జట్లు తలపడ్డాయి. ఈ పోటీలలో గెలుపొందిన ఫ్రెండ్స్ లెవెన్ జట్టుకు మొదటి బహుమతి, ఎస్ఆర్సైచ్ జట్టుకు రెండో బహుమతి అందజేశారు. కార్యక్రమంలో పెద్దమందడి ఎంపిపి రఘు ప్రసాద్, స్థానిక ఎంపీటీసీ సాయి భార్గవి రాజశేఖర్ శెట్టి, చిన్న మందడి మాజీ సర్పంచ్ సూర్య చంద్రారెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యుడు వెంకటస్వామి, ఖిల్లా ఘనపురం సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, నాయకులు మణిగిల్ల తిరుపతిరెడ్డి, కొత్త కాపు వెంకటేశ్వర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సుదర్శన్, గ్రామ చత్రపతి శివాజీ యువజన సంఘం సభ్యులు, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎద్దుల గిరక పోటీలో బహుమతులు



ఆత్మకూర్, ఏప్రిల్ 11(తీన్మార్ న్యూస్): మండలంలోని పిన్నంచెర్ల గ్రామంలో ఉగాది పండుగ పురస్కరించుకొని బుధవారం రోజు గ్రామ యువజన సంఘం ఆధ్వర్యంలో ఎద్దుల గిరిక పోటీల నిర్వహించారు. ఈ పోటీలో మొదటి బోయ గోవిందు బహుమతి కైవసం చేసుకోగా రెండో బహుమతిని బోయ వెంకటేష్, మూడవ బహుమతి గొల్లసత్తన్న దక్కించుకున్నారు. గురువారం రోజు బహుమతుల ప్రధానం చేశారు. మొదటి బహుమతి ఐదు తులాల వెండి ఎం.విజయలక్ష్మి మచ్చేందర్ గౌడ్, మాజీ సర్పంచ్ రెండో బహుమతి మూడు తులాల వెండి మల్లేష్ గౌడ్, మూడో బహుమతి రెండు తులాల వెండి బోయ కాజన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ బోయ మాసన్న, సుధాకర్ రెడ్డి, గొల్ల కథలన్నా, హుజూర్ వెంకటన్న, కురువ విష్ణు, హరీష్ గౌడ్, మున్నూరు కొండారెడ్డి, కుమ్మరి వెంకట్, బోయ బలరాం, గుర్రాల బలరాం, గొల్ల శివన్న, గొల్ల కురుమన్న, పెద్దలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో బిజెపి నాయకులు



టేక్మాల్, ఏప్రిల్ 11(తీన్మార్ తెలుగు): మండలంలోని ఎల్లుపేట గ్రామంలో లాభార్తి సంపర్క్ అభియాన్ మరియు ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు పొందుతున్న లబ్ధిదారులను కలిసి వాటి వల్ల కలుగుతున్న ఉపయోగాలను రాబోయే పథకాల గురించి బిజెపి మండల కమిటీ వివరించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి స్టిక్కర్లు అంటించి పాంప్లెట్లు పంచారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నవీన్, మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి సిద్ధిరాములు, అబ్బని రాములు, అంబయ్య, ఉపాధ్యక్షులు వడ్డె రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లుపేట రాజు, యువ మోర్చా అధ్యక్షులు పవన్, బిసి మోర్చా మండల అధ్యక్షులు శేఖర్, అశోక్, బూత్ అధ్యక్షులు నర్సింలు, నాగరాజు, లోహిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పిన్నంచర్ల లో పూలే జయంతి వేడుకలు



ఆత్మకూర్, ఏప్రిల్ 11(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండలం, పిన్నంచెర్ల గ్రామంలో సంఘసంస్కర్త బడుగు బలహీనవర్గాల హక్కులకై పోరాడి కుల వివక్షతకు నిరూపించుటకు శ్రీ విద్యాభివృద్ధికి విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుంది అని సమ సమాజ స్థాపనకై అహర్నిశలు కృషిచేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా జ్యోతిరావు పూలే విగ్రహానికి పిన్నంచర్ల గ్రామ ప్రజలు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విజయలక్ష్మి మచ్చేందర్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ మాసన్న, పిఎసిఎస్ డైరెక్టర్ సరిత, అజ్జపాగ లక్ష్మన్న, మల్లికార్జున్, ఆటో రవి, మహేందర్, రాజన్న, విష్ణు, విజయ్ టైలర్ శ్రీను, డాక్టర్ హరీష్, బోయ హరీష్, వంశీ, వికాస్ వినోద్, సత్తన్న, కొండన్న, పాల్గొన్నారు.

# శ్రీరామనవమి వేడుకలకు ఎమ్మెల్యేకి ఆహ్వానం పత్రిక



ఆత్మకూరు, ఏప్రిల్ 11(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండలం, మూలమల్ల గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా ఎద్దుల బండ్ల గిరక పోటీలు నిర్వహించడం జరుగుతుందని కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి రావాలని కోరుతూ మూలముల గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం రోజు ఎమ్మెల్యేకి ఆహ్వాన పత్రికను మక్తల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో అందజేశారు. ఈ కార్యక్రమంలో ములమల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రతాపరెడ్డి, గజేంద్ర రెడ్డి, సత్తన్న, ఎంపిటిసి లక్ష్మన్న వెంకటన్న, శివరాజ్, మహేందర్, కురుమూర్తి, నరేష్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపినా ఇంజ



రాజాపేట, ఏప్రిల్ 11(తీన్మార్ న్యూస్): రాజపేట మండల కేంద్రంలో, ఎంఈఎఫ్, రాజపేట మండల కన్వీనర్ ఇంజ మహేష్ మాదిగ బుధవారం రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు, రంజాన్ శుభాకాంక్షలు తెలిపి, అలాయి బలాయి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి, జూకంటి ప్రవీణ్ కుమార్, ఎంఈఎఫ్, మండల నాయకులు, పి సమ్మయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు లేని భారతదేశంగా తీర్చిదిద్దుదాం




**- చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మెగా రెడ్డి**

వనపర్తి నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 11(తీన్మార్ న్యూస్): గురువారం వనపర్తిలోని స్థానిక ఈద్గా ప్రాంగణంలో బాల్య వివాహాలు నిషేధం అనే పోస్టర్ను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా.జిల్లెల చిన్నారెడ్డి మరియు ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు లేని భారతదేశంగా తీర్చిదిద్దుదాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మెఘా రెడ్డి, ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ ఆదిత్య రెడ్డి, ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి



ఆత్మకూరు, ఏప్రిల్ 11(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, అమరచింత పట్టణ కేంద్రంలో గురువారం రోజు కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు నిర్వహించారు. వేడుకలో భాగంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్సీ శ్యాంసుందర్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్ మాట్లాడుతూ 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా గ్రామంలో జన్మించిన పూలే సావిత్రిబాయిని వివాహమాడి ఆమెకు తన స్వయంగా చదువు నేర్పించి బాలికల కోసం దేశంలోనే మొట్టమొదట మహిళల చదువు కోసం పాఠశాలను ప్రారంభించి, వారి అభ్యున్నతి కోసం కృషి చేసిన పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని పిలుపునిచ్చారు. కుల వివక్ష, అంటరానితనం వ్యతిరేకంగా పూలే ప్రత్యక్ష పోరాటాలు చేశారని కొనియాడారు. అంబేద్కర్ కు గురువుగా పూలే ఉండడం దేశానికి ఆదర్శమని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి ఎస్సి అరుణ్ కుమార్, ఏ.నిశాంత్, రాజ్ పెద్ద బాలరాజు, శేఖర్, శ్యామ్, ప్రభాకర్, హనుమంతు, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్బంగా రక్త దానం

## జ్యోతిబాపూలే దంపతుల ఆశయాలను కొనసాగించాలి

## ఎబిఎస్ఎఫ్, బీఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్



శాయంపేట, ఏప్రిల్ 10 (తీన్మార్ న్యూస్): శాయంపేట మండలంలోని పత్తిపాక గ్రామంలో అంబేద్కర్ విద్యార్థి సమాఖ్య జిల్లా కార్యదర్శి నాలికె ప్రతాప్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి రావు పూలె జయంతి సందర్భంగా మెగా రక్తదాన శిభిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు, బహుజన సంక్షేమ సంఘము జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్ పాల్గొని పూలె చిత్ర పటానికి పూలతో నివాళ్లు అర్పించి రక్త దాతలకు పండ్లు పంపిణి చేసారు.

అనంతరం వారు మాట్లాడుతూ పూలె సేవలు మరువలేనివాని, మనువాదం బలంగా ఉన్న రోజుల్లోనే మహిళలకు హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసారని గుర్తు చేసారు. పూలె దంపతులు కృషి వల్లనే దేశంలో మొదటిగా మహిళలకు హక్కులు వచ్చాయని అన్నారు. మహిళల కోసం పాఠశాల స్థాపించి ఊరిలో నుండి వెలివేయాబడ్డ పట్టు విడవకుండా అనేక మహిళ పాఠశాలు స్థాపించిన అసలు సిసలు సామాజిక కార్యాకర్తలు పూలె గారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మంద సురేష్, సతీష్, క్రాంతి, వేణు, నాయకులు చెల్పూరి శ్రీకాంత్, ప్రశాంత్, కుమార్, రాజశేఖర్, మీనా చారీ, రామ్ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతిక రంజాన్

## – వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము



పెబ్బేరు, ఏప్రిల్ 11(తీన్మార్ న్యూస్): ముస్లిం సోదరి సోదరులందరి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్ ఉల్ ఫితర్వేడుకలను వనపర్తి జిల్లాలోని ముస్లిం ఈద్గా దగ్గర అందరూ ఆనందముగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. నెల రోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరము జరుపుకునే రంజాన్ పండుగను ముస్లింలు తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఇంటిలిపాధి సంతోషంగా జరుపుకోవాలని పిలువునిచ్చారు. అని సేవలను మించిన మానవ సేవ అత్యునతమైనదని చాటి చెప్పే రంజాన్ పండుగ లౌకికవాదమునకు, మతసమరస్యానికి ప్రతికగా నిలుస్తుందన్నారు. ముస్లిం పవిత్ర గ్రంధము ఖురాన్ ఆవిర్భవించిన. రంజాన్ మాసములో ముస్లింలు అనుకరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షనతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్ర పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయి అని అన్నారు.

మైనార్టీల అభ్యునతికి. భారతదేశంలో నరేంద్ర మోడీ ప్రధాని అయిన తర్వాత ప్రభుత్వము అత్యంత ప్రాధాన్యము ఇస్తుందని, అందుకే మైనార్టీల సంక్షేమనికి బడ్జెట్ కేటాయింపులను సబ్కా సాత్ సబ్కా వికాస్ క్రింద నరేంద్ర మోడీ మైనారిటీలకు దేశంలో పెద్దపీట వేసినారు వారికి ఎన్నో సంక్షేమ పథకాలు ఇవ్వడం జరిగిందన్నారు. పిఎం విశ్వకర్మ క్రింద మైనారిటీలకు లక్ష రూపాయల నుండి మూడు లక్షల వరకు అన్ని రాష్ట్రాలలో ఇవ్వడం జరిగింది త్రిబుల్ తలాక్ ఇవ్వడం భారత దేశంలో పాకిస్తాన్ వచ్చిన టెర్రరిస్టుల నుండి ముప్పు ఏర్పడింది వారికి మాత్రమే బిజెపి వ్యతిరేకం భారతదేశంలో ఉన్న మైనార్టీ సోదరులు భాయ్ భాయిగా ఉన్నారు కొన్ని రాజకీయ పార్టీలు బిజెపికి మైనార్టీ సోదరులకు మధ్య చిచ్చు పెడుతున్నారు కేంద్రంలో ఎన్నో మైనారిటీ సోదరులకు ఎన్నో పథకాలు ఇచ్చారన్నారు. తెలంగాణ రాష్ట్రము సుభిక్షముగా ఉండాలని, ప్రజలంతా కలసి మెలసి సుఖ సంతోషాలతో జీవించేలా అల్లా ఆశీర్వాదాలుం ఈ కార్యక్రమంలో బిజెపిరాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సబిరెడ్డి వెంకటరెడ్డి, బిజెపి వనపర్తి జిల్లా ఉపాధ్యక్షుడు రామన్న వెంకటేశ్వర్ రెడ్డి, వనపర్తి జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, వనపర్తి పట్టణ బిజెపి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# బధిరుల పాఠశాలలో 2024-25 విద్యా సం.కి దరఖాస్తులు ఆహ్వానం

## శ్రీ వేంకటేశ్వర బధిరుల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె లక్ష్మీనర్సమ్మ



ములుగు, ఏప్రిల్ 11 (తీన్మార్ న్యూస్): 2024-25 విద్యా సంవత్సరంనకు గాను ప్రవేశాలకు ములుగు జిల్లా నుంచి దరఖాస్తులను స్వీకరిస్తునట్లు శ్రీ వేంకటేశ్వర బధిరుల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె లక్ష్మీనర్సమ్మ గురువారం తెలిపారు. ములుగు జిల్లాలోని 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుచున్న విద్యార్థుని విద్యార్థులు దరఖాస్తు చేసుకొనుటకు అర్హులనీ అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు వారు ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర బధిరుల ఉన్నత పాఠశాల - మయూరి గార్డెన్ లైన్, ప్రగతి నగర్ కాలనీ ఫేస్-2, పోస్ట్ ఎన్ఐటి, హన్మకొండ జిల్లా లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత 38 సంవత్సరాల నుండి దాదాపు 200 మంది విద్యార్థినీ, విద్యార్థులకు 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉచిత విద్యాబోధన, వసతి గృహం కల్పిస్తూన్నామని, మా పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులు 100 శాతం రిజల్ట్స్ తో ప్రతి సంవత్సరం ఉత్తీర్ణత అవ్వటం జరుగుతుందన్నారు. ఈ దరఖాస్తులు ఏప్రిల్ 30 వరకు తీసుకోబడుననీ ఆమె తెలిపారు. దరఖాస్తుతో పాటు తప్పని సరిగా ఈ క్రింది తెల్పిన పత్రాలను జతపర్చుటకు తీసుకొని రాగలరనీ అన్నారు. వికలాంగుల సదరం (సదరం) సర్టిఫికెట్,పుట్టిన తేది సర్టిఫికెట్,స్టడీ (స్టడీ) సర్టిఫికెట్ కులం ఆదాయం ధ్రువీకరణ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు పత్రం, 4 పాస్ ఫోటోలు మిగతా వివరాలకు మా ఫోన్ నెంబర్లు 6300585912, 9440739423, 8801117608, 9866673486, 8008136309 సంప్రదించాలని ఆమె కోరారు. మిగతా వివరాలకు శ్రీ వేంకటేశ్వర బధిరుల ఉన్నత పాఠశాల, మయూరి గార్డెన్ లైన్, ప్రగతి నగర్ కాలనీ ఫేస్-2, పోస్ట్:- ఎన్ఐటి, జిల్లా: హన్మకొండ, తెలంగాణ రాష్ట్రం - 506004 అడ్రస్ ను సంప్రదించాలని ఆమె తెలిపారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు

## – సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే

## – మంద శ్రీకాంత్ హనుమకొండ జిల్లా కార్యదర్శి



హన్మకొండ, ఏప్రిల్ 11 (తీన్మార్ న్యూస్): సామాజిక విప్లవకారుడు అనగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి. స్టాలిన్ మంద శ్రీకాంత్ అన్నారు. గురువారం రోజున హనుమకొండ నగరంలోని జులైవాడలో ఎస్టీ హాస్టల్లో విద్యార్థులతో కలిసి జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, కోసం వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. వారి యొక్క జయంతి సందర్భంగా వారి సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పిస్తున్నాము అని మాట్లాడారు నేటితరం విద్యార్థులు యువత వారి పోరాట స్ఫూర్తితో ముందుకు నడవాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ విజయలక్ష్మి విద్యార్థులు శ్రావణి రమ్య స్వరూప మౌనిక శ్యామల శిరీష అనూష తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 197 జయంతి వేడుకలు



ములుగు, ఏప్రిల్ 11 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కడపాక రాజశేఖర్ వర్మ అధ్యక్షతన జరిగిన మహాత్మ జ్యోతిరావు పూలే 197వ వేడుకలకు ముఖ్య అతిథిగా ములుగు జిల్లా ఇన్చార్జ్ పసులాది ముఖేష్ పాల్గొని మాట్లాడుతూ భారత దేశ బహుజనుల ఆశాజ్యోతి సంఘసంస్కర్త బహుజనుల విద్యకు మహిళల విద్యకు కోసం తమరికి సంతానం వద్దనుకొని భారతదేశ బడుగు బలహీన వర్గాలు నా పిల్లలని వారికి విద్య నేర్పడం కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని పసులాది ముకేశ్ కొనియాడారు.

జ్యోతిరావు పూలే ఆశయాలను నెరవేర్చే ఏకైక పార్టీ మహనీయ సిద్ధాంతాలతో నిర్మాణమైన పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమే బహుజనులంతా మహనీయుల సిద్ధాంతాలతో నిర్మాణమైన బహుజన సమాజ్ పార్టీ వైపు రావాలని రాబోయే రోజుల్లో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని పసులాది ముఖేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు పొరిక శ్యామల నాయక్ విశిష్ట అతిథిగా పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఈసీ మెంబర్ బుర్రి దేవేందర్, మండల నాయకులు సామర్ల గణేష్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు కోరే రవి యాదవ్, దినకర్, అజయ్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

## – పాల్గొన్న పి.జగదీశ్వర్ రెడ్డి, పి విష్ణువర్ధన్ రెడ్డి





వనపర్తి నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 11(తీన్మార్ న్యూస్): రంజాన్ పండుగను పురస్కరించుకుని, గురువారం చివరి రోజున పెద్ద మందడి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఇఫ్తార్ విందు కార్య క్రమంలో మండల నాయకులు పి.జగదీశ్వర్ రెడ్డి, పి.విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వరంలో మండల కేంద్రంలో జిమ్మ మసీదులో జరుపుకున్నారు. రంజాన్ పండగను పురస్కరించుకొని చివరి రోజు అయిన గురువారం నాడు ముస్లిం సోదరులకు 30 రోజులు పవిత్రంగా భావించి ముగించిన చివరి రోజు పెద్దమందడి జిమ్మ మసీదులో ఇఫ్తర్ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పి.జగదీశ్వర్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు పి. విష్ణువర్ధన్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వి.నరేష్, కుమ్మరి బాలకృష్ణ, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఫజల్ రెహమాన్, పెట్రోల్ పంపు రఫీ, గఫూర్, నిసార్ మొదలగు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# సమాజ మార్పుకు కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే





రామన్నపేట, ఏప్రిల్ 11(తీన్మార్ న్యూస్): మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక సమానత్వం, మహిళా సాధికారత, విద్యాభివృద్ధికి అవిశ్రాంతంగా సమాజ మార్పుకు కోసం కృషి చేసిన గొప్ప మహనీయుడని సామాజిక కార్యకర్త వేముల సైదులు అన్నారు. రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా వారు పాల్గొని పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కుల వివక్షత పై తానే ఎదుర్కొన్న సంఘటనలకు, అసమానతులకు వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్యం చేయడంలో సఫలీకృతమై స్వయంగా పాఠశాలలు ఏర్పాటు చేసి విద్య, సామాజిక మార్పు కోసం కృషి చేసిన గొప్ప సామాజిక సంఘ కర్త మహాత్మా జ్యోతిరావు పూలే వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఈదులకంటి శివకుమార్, పిట్ట మధుసూదన్ రెడ్డి, పిండి సైదులు, బాసాని సత్యనారాయణ, వేముల దయాకర్, శ్రీశాంత్, కోట పరమేష్, నరసింహ, లింగయ్య, బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

# మల్లు రవి గారిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం

## – వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



వనపర్తి నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 11(తీన్మార్ న్యూస్): నాగర్ కర్నూల్ పార్లమెంట్ నుంచి ఎంపీ బరిలో నిలిచిన డాక్టర్ మల్లు రవి ని నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఏడు నియోజకవర్గాల నుంచి భారీ మెజారిటీతో గెలిపిస్తామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. గురువారం వనపర్తి పట్టణంలోని నంది హిల్స్లో గల తన క్యాంపు కార్యాలయంలో ఎన్నికల బ్రోచర్ను విడుదల చేసి విలేకరులతో మాట్లాడారు. నవంబర్లో జరిగిన ఎమ్మెల్యే ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరు ఎలా కష్టపడ్డారో నేడు నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలుపు కోసం కూడా అలాగే ప్రయత్నించాలని మల్లు రవి నీ భారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మల్లు రవి ఎంపీగా గెలవడం, కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవడం ఖాయమని ఆయన అన్నారు. మల్లు రవి ఎంపీగా గెలవడంతో కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన పనులు సైతం మనకు నిరాటంకంగా కొనసాగుతాయని, రైల్వే లైన్ ఫారెస్ట్ యూనివర్సిటీ లాంటి ఎన్నో కార్యక్రమాలను మనం చేపట్టవచ్చునని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎమ్మార్పీఎస్ నాయకులు సతీష్ మాదిగ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి లో ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు



తుర్కపల్లి, ఏప్రిల్ 11(తీన్మార్ న్యూస్): మజీద్ మునీర్ లో ముస్లిం సోదరులు తమ ఉపవాసాలు ముగించుకొని ఈరోజు రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మసీద్ మౌలి సాబ్, సాకీబ్ పవిత్ర ఖురాన్ బోధనను వినిపించారు. నమాజ్ అనంతరం కార్యక్రమంలో సదర్ ఎండి బురాన్, మాజీ కోఆప్షన్ యాకూబ్, జహంగీర్, యూసుఫ్, గౌస్, సలీం, నజీర్, షాదుల్లా, మస్తాన్, ఇమ్రాన్, చాంద్ పాషా, మహమూద్, రబ్బు, అఫ్రోజ్, తదితర ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా అధికారులు





భువనగిరి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11(తీన్మార్ న్యూస్): గురువారం నాడు మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని వారి విగ్రహానికి జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్యాంసుందర్,

భువనగిరి మున్సిపల్ కమీషనర్ రామాంజులు రెడ్డి, తహసీల్దార్ అంజిరెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# వెల్టూర్ లో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



వనపర్తి నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 11(తీన్మార్ న్యూస్): మండలంలోని వెల్టూర్ గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను డీఎస్ మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డిఎస్ మహేష్ మాట్లాడుతూ సామాజిక విప్లవానికి పునాదులు వేసిన గొప్ప ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. భారతదేశంలో కుల నిర్మూలన కోసం రాజీ లేని పోరాటం చేసిన విప్లవకారుడని, బడుగు బలహీన వర్గాలను చైతన్యం చేసిన విప్లవ జ్యోతి అని జ్యోతిరావు పూలే సేవలను కొనియాడారు. పెద్దమందడి జడ్పిటిసి రఘుపతి రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో ముందుకు సాగాలని వారి ఆశయాలను కొనసాగించాలని ఆయన సేవలను స్మరించుకున్నారు. హైకోర్టు న్యాయవాది హంసు వర్మ మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం జీవితాన్ని ధారబోసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. సామాజిక అసమానతలపై ఉద్యమం చేసిన జ్యోతిరావు పూలే జీవితం అందరికీ ఆదర్శమని, ప్రతి ఒక్కరూ మహనీయులు చూపిన ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని , డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జ్యోతిరావు పూలే నీ గురువుగా భావించారని ఆయన సేవలను స్మరించుకున్నారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ చదువులతోనే సమన్యాయం, అభివృద్ధి సాధ్యమని నమ్మిన మహాత్ముడు జ్యోతిరావు పూలే అని, 150 ఏళ్ల క్రితం స్త్రీ విద్య కోసం ఆలోచించిన గొప్ప మేధావి జ్యోతిరావు పూలే అని అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో పాల్గొని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి డిఎస్ మహేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.శ్రీనివాస రెడ్డి, బిజెపి మండలాధ్యక్షులు తిరుపతయ్య, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ఆర్.బాబు రెడ్డి, రైతుబంధు మాజీ అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, వివేక్, గుండెల ఆంజనేయులు, ఇరికిచెట్టు ఆంజనేయులు, సుద్దబాయి రాజు, జిఎల్ అనంతరెడ్డి, అశోక్ (చిట్టి) సంబ యాదయ్య, వినోద్, సర్వేశ్వర్ రెడ్డి, సుంకరి లింగమూర్తి, శివాలయ పూజారి శివకుమార్, దయ్యాల అంజన్న, జమ్ములయ్య, నరాల నాగభూషణ్, దయ్యాల శ్యామ్, గుండెల సుభాష్, ఇరికి చెట్టు రాములు, మిల్లర్ రాజు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# తొలి సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే

## – ఎమ్మెల్యే మేఘా రెడ్డి



వనపర్తి నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 11(తీన్మార్ న్యూస్): భారతదేశంలో అక్షర జ్ఞానం అందరికీ కావాలని ఆకాంక్షించిన తొలి సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం పూలే జయంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని ప్రజాభవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం) లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరక్షరాస్యురాలైన తన భార్య సావిత్రిబాయ్ కి చదువు చెప్పించి, ఆమెను తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చేసిన ఘనత జ్యోతిరావు పూలే కు దక్కింది అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాతనాటి కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ పక్కన అధ్యక్షులు చీర్ల చందర్, కౌన్సిలర్లు విభూది నారాయణ, లక్ష్మీ రవి యాదవ్, మండల యువజన అధ్యక్షులు రవి కిరణ్, ఖిల్ల ఘణపురం సింగిల్ విండో డైరెక్టర్ ఈ గోపాల్పేట్ సాయి చరణ్ రెడ్డి, చీర్ల శేఖర్, మనీగిళ్ల తిరుపతిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సర్క్యులర్ 1894 ను అమలు చేయాలి

## – తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య



చిట్యాల, ఏప్రిల్ 11(తీన్మార్ న్యూస్): గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సర్కులర్ నెంబర్ 1894 తక్షణమే అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య డిమాండ్ చేశారు. గురువారం నాడు చిట్యాల మండలం, పేరపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి అనంతరం కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ 2023 డిసెంబర్ 14న తెలంగాణ గవర్నమెంట్ పంచాయతి రాజ్ & రూరల్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ వారు జారీ చేసిన సర్కులర్ నెంబర్:– 1894 NREGA/ work/ 2023 ప్రకారం ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీలకు మంచినీటి సదుపాయాన్ని కల్పిస్తూ 32 జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారని ఒక మనిషికి రోజు రెండు లీటర్ల వాటర్ సప్లై కి రెండున్నర రూపాయలు చొప్పున ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శులు అమలు చేసే విధంగా ఆదేశాలు జారీ చెప్పినప్పటికీ నేటికీ అమలు కావడం లేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 1 వ తేదీ నుండి దినసరు కూలి 300 రూపాయలు ఇస్తామని ప్రకటించిందని కానీ ఎండలు తీవ్రతరంగా ఉండడం మూలంగా కూలీలకు పనికి తగ్గ వేతనం రావడం లేదని సమ్మర్ అలవెన్స్ 30% అమలు చేయాలని, కొలతలు లేకుండా వేతనం ఇవ్వాలని, పని ప్రదేశాలలో టెంట్లు, మెడికల్ కిట్లు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కూలీలకు ఉచిత వైద్య సదుపాయాన్ని కల్పించాలని, ప్రమాదంలో చనిపోయిన కూలీలకు 20 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా దినసరి కూలి 600 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, మండల కార్యదర్శి మెట్టు పరమేష్, మండల ఉపాధ్యక్షులు అరూరి నరసింహ, నాయకులు అంతటి యాదయ్య, అంతటి నరసింహ, గ్రామ శాఖ అధ్యక్షులు వెంగలి రేణుక, ఉపాధ్యక్షులు బోడిగే శోభ, కార్యదర్శి అంతటి పార్వతమ్మ, సహాయ కార్యదర్శి అంజమ్మ, కోశాధికారి బొడిగే పారిజాత, రజిత, ప్రభావతి, ఉమా, వరలక్ష్మి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే స్ఫూర్తితో ముందుకు సాగాలి

## బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్



రాజాపేట, ఏప్రిల్ 11(తీన్మార్ న్యూస్): భారతదేశంలో సామాజిక విప్లవానికి పునాదులు వేసిన ధార్మికుడు మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా గురువారం రాజపేట మండల కేంద్రంలో మహనీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూలే మహనీయుని చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాల్లర్పించారు. ఈ సంద్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశంలోని అంటారనితనం, నిరక్షరాస్యత, నిర్మూలన కోసం, స్త్రీ జాతి ఉద్ధరణ కోసం అనేక పాఠశాలలు ఏర్పాటుచేసి సామాజిక మార్పుకు శ్రీకారం చుట్టిన పూలే మహనీయుని జీవితాన్ని భారత సమాజం ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలన్నారు. దేశంలోని అట్టడుగు వర్గాల ప్రజలకు విద్యా, ఉద్యోగ,రాజకీయ రంగాల్లో సమానమైన వాటా కల్పించినప్పుడే పూలే మనయుడు కలలుగన్న కలలు నెరవేరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మహనీయుల ఉత్సవ కమిటీ నేతలు ఇంజ మహేష్, ఎర్ర గోకుల నాగార్జున, రంగొల్ల శ్రీను, పెద్దోల్ల సమ్మయ్య, మంగ కృష్ణ, బిర్రు శ్రీను, బొంబాయి శ్రీను, చంద్రం, స్వామి, కోయ బాలరాజు, బొడ్డు ఉపేందర్, కిరణ్, శ్రీహరి, బిక్షపతి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సిపిఎం నాయకులు



రామన్నపేట, ఏప్రిల్ 11(తీన్మార్ న్యూస్): రంజాన్ పండుగ నేపథ్యంలో రామన్నపేట మండల కేంద్రంలోని ముస్లిం సోదరులకు సిపిఎం నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా దీక్షలు, ఉపవాసాలు, దైవారాధన, దానధర్మాలు, చెడును త్యజించడం, సాటి మానవులకు సేవ, వంటి సత్కార్యాల ద్వారా ప్రజలకు సుఖసంతోషాలు కలగాలని, మానవాళికి హితాన్ని బోధించే రంజాన్ పండుగ సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వమానవ సమత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు జెల్లల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,రామన్నపేట వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, పిట్టల శ్రీను, కందుల హనుమంతు, బోయిని ఆనంద్, తదితరులు ఉన్నారు.

# రాజాపేట లో భక్తిశ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పండుగ వేడుకలు

## – ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని పరస్పరం రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్న ముస్లిం సోదరులు

## – ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన నాయకులు









రాజాపేట, ఏప్రిల్ 11(తీన్మార్ న్యూస్): నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేసి 30వ రోజు నెలపొడుపు చూసిన మరుసటి రోజు ప్రపంచ వ్యాప్తంగా ముస్లిం సోదరులు నిర్వహించుకునే ఈద్–ఉల్–ఫితర్ రంజాన్ వేడుకలను రాజాపేట మండల కేంద్రంలో చుట్టుపక్కల గ్రామాల ముస్లిం సోదరులు ఈద్గాలో అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. మసీదు మత ప్రబోధకులు ఈద్–ఉల్–ఫితర్ పండుగ ప్రత్యేకత ఆధ్యాత్మికత మరియు దేశభక్తి పరమత సహనం, ఐక్యత, సామాజిక సేవ లాంటి చక్కని అంశాలను ముస్లిం సోదరులకు అర్థమయ్యేలా వివరించారు. నిరుపేద ఆకలి గుర్తించి వారికి సహాయపడే విధంగా చెల్లించే ఫిత్రా (దానం) ప్రత్యేకతను ముస్లిం సోదరుల బాధ్యతలను ఆయన తమ ప్రవచనంలో గుర్తు చేశారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ముస్లింలు అలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ తెలుపు కున్నారు. ఖబరస్థాన్ సందర్శించి అమరులను స్మరిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లిం సోదరులు కొత్త దుస్తులు ధరించి అత్తరు, సెంటు వాసనలతో, ప్రత్యేక వంటకం షీర్ కుర్మా, బిర్యాని రుచులను బంధు మిత్రులతో ఆస్వాదిస్తూ పండుగ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల టీజేయు జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు ఎండి యూసుఫ్, మహమ్మద్ బషీర్, తయ్యబ్ అలీ, సలీం, నజీర్,హుస్సేన్, జహంగీర్, గోరేమియా, ఫయాజ్, అప్షు, సలావుద్దీన్, మహమ్మద్ జహంగీర్, మహమ్మద్, రహీమ్, మహమ్మద్ అన్వర్, చుట్టుపక్కల గ్రామాల ముస్లిం సోదరులు ముస్లిం యూత్ సభ్యులు, పాల్గొన్నారు. నమాజ్ అనంతరం పలు పార్టీల నాయకులు ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన రంజాన్



జవహర్ నగర్, ఏప్రిల్ 11(తీన్మార్ న్యూస్): మున్సిపల్ పరిధిలో గల ఆయా ఈద్గా ల్లో రంజాన్ ఈదుల్ ఫితర్ ప్రార్థన లు ప్రశాంతంగా జరిగినాయి. గురువారం రోజున వెంకటేశ్వర కాలనీ లోని పాత ఈద్గా, అంబేద్కర్ నగర్ ఈద్గా, మల్కారం ఈద్గా, అరుంధతి నగర్ ఈద్గా, ఫరానగర్ ఈద్గా, మల్కారం ఈద్గా, వికలాంగుల కాలనీ ఈద్గా లలో ప్రార్థనలు జరిగాయి. దేవుడి ఆజ్ఞలను తప్పకుండా అనుసరించాలని శాంతియుతమైన ప్రేమతో అన్ని సమస్యలను పరిష్కరించుకోవాలని, అల్లాహుతాలా!... అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండి మంచి జరిగేలా కరుణించాలని ప్రార్థించారు. అదేవిధంగా ఈ పై కార్యక్రమాలు ఎలాంటి గందరగోళం లేకుండా ప్రశాంతంగా ప్రార్థనలు ముగియడానికి సహకరించిన పోలీసు అధికారులకు జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శి ఎం డి.పాషా మియా, టీ కాలేష గురువారం రోజు పంపిన ఒక పత్రిక ప్రకటనలో ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన మర్రి నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 11(తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం, నియోజకవర్గ పరిధిలోని ఇబ్రహీంపట్నం, రాయపోల్, జాపాల గ్రామాలలో గురువారం రోజు ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ టిపిసిసి సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి ముస్లిం సోదరులను కలుసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్బంగా మర్రి నిరంజన్ రెడ్డి మట్లాడుతూ అతి పవిత్రమైన రంజాన్ పర్వదినం మన అందరిలో సోదర భావాన్ని పెంపొందించి, మనలో కొత్త ఉత్సాహాన్ని నింపాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కామన్ల యాదగిరి, ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, కప్పరి చందు, కమలాకర్ రెడ్డి, ఎంపీటీసీ లట్టుపల్లి చంద్రశేఖర్ రెడ్డి, వివిధ గ్రామాల ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ఘనంగా ఈద్-ఉల్-ఫితర్



ఆత్మకూరు, ఏప్రిల్ 11(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు పట్టణ కేంద్రంలో ఘనంగా ఈద్–ఉల్–ఫితర్ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా ముస్లిం సోదరులు రంజాన్ ప్రాముఖ్యతను ప్రవక్త మహమ్మద్ రసూలిల్లహ్ సల్లల్లాహు అలైహి వ సలాం ఉప సందేశం దివ్య ఖురాన్ సూక్తులను మౌలానా ముక్తదీర్ ముస్లిం ప్రజానీకానికి తెలియజేశారు. అనంతరం ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం వివిధ రాజకీయ పార్టీల నాయకులు మరియు ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ ఎస్ఐ నరేందర్ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి, కల్లుగీత డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, ఆత్మకూరు మునిసిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్, ఎంపీపీ బంగారం శ్రీనివాసులు, కౌన్సిలర్ మండ్ల రామకృష్ణ, మోసిన్, మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్, ఆత్మకూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరమేష్, ఆత్మకూర్ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు, మక్తల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తులసి రాజు యాదవ్, సీనియర్ నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, మాజీ మండలాధ్యక్షులు రహమతుల్లా, అమరచింత టౌన్ అధ్యక్షులు అరుణ్ కుమార్, మైనార్టీ యూత్ అధ్యక్షులు ఎండి రఫీక్, అక్షర స్కూల్ అధినేత నాగేశ్వర్, అజ్మత్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పిన్నాంచర్ల మల్లేష్ గౌడ్, జహంగీర్, ఏవైసీ సెక్రటరీ గడ్డం శ్రీకాంత్, వెంకట్ నరసింహారావు, సిరాజ్, ఆర్టిఏ కాజా పాషా, ముస్లిం సోదరులు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

## – ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్



వనపర్తి నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 11(తీన్మార్ న్యూస్): రంజాన్ పండుగ పర్వదినాన ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రతి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఐక్యవేదిక సబ్యుడు టీజేఎస్ ప్రదాన కార్యదర్శి ఎండీ షఫీ కి,

మరియు ముస్లిం మత పెద్ద అన్వర్ మౌలానా సాబ్ కు పవిత్ర మైరూమా శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాగర్ కర్నూలు ఇంచార్జ్ బి.రాములు, ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ ఎర్ర శీను, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, దళితర సంఘ రాష్ట్ర నాయకులు గండు శివ, నాగవరం వెంకటేష్, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, కోఆప్షన్ సభ్యులు గులాం ఖాదర్, మైనార్టీ నాయకులు వహీద్, స్టార్ రహీమ్, ఖాదర్ షా, నాయకులు శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

**- నీటి ట్యాంకులను పరిశీలిస్తున్న మండలం స్పెషల్ ఆఫీసర్**



భువనగిరి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11(తీన్మార్ న్యూస్): వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్ అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం వెంకటాపురం, వేల్పుపల్లి, గుజ్జవానికుంట తండా, మోతిరామ్ తండాలో పరిశీలించారు. ఈ సందర్భంగా నీటి సమస్యపై గ్రామస్తులతో చర్చించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. మిషన్ భగీరథ వాటర్ సప్లై తగ్గినచో, గ్రామంలో ఉన్న గ్రామపంచాయతీకి సంబంధించిన బోర్ వాటర్ నుండి అందరికీ సరఫరా చేయడం జరుగుతుంది. గ్రామాల్లో నీటి సరఫరా సక్రమముగా చేయుచున్నారా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో రానున్న రోజులలో నీటి సమస్య ఏర్పడితే ముందస్తు చర్యలకు గాను వ్యవసాయ బోర్లను అద్దె ప్రాతిపదికన తీసుకొనుటకు, అందుకు సంబంధించిన రైతులను గుర్తించడం జరిగినది అని తెలిపినారు. మోతీరాం తండాలో నీటి సమస్య లేకుండా చేయుట కొరకు ధర్మానాయక్ రైతు వద్ద బోరును అద్దెకు తీసుకున్నారు. వ్యవసాయ బోరు నుండి ట్యాంకు వరకు పైప్ లైన్ వేయించడం జరిగిందని అన్నారు. ప్రతిరోజు సరఫరా చేయు నీటిలో క్లోరినేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు.





క్లోరోస్కోప్ ద్వారా క్లోరినేషన్ చేసిన నీటిని పరిశీలించడం జరుగుతుందని అని తెలిపారు. ప్రతి మాసం 1వ, 11వ, 21వ తేదీల్లో ట్యాంకులను శుభ్రం చేయవలసిందిగా పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈరోజు గ్రామంలో ట్యాంకును శుభ్రం చేసినారు. పదివేల లీటర్ల నీళ్లకు 40 గ్రాముల చొప్పున బ్లీచింగ్ పౌడర్ ను కలిపి క్లోరినేషన్ చేసి నీటిని సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. మండలంలో ఏ గ్రామంలోనైనా నీటి సమస్య వచ్చిన తర్వాత ఇబ్బంది పడకుండా ఉండాలని ముందస్తుగానే గుర్తించి తగు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మెహర్ సాయి, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి కల్యాణంలో పాల్గొన్న మంత్రి





టేక్మాల్, ఏప్రిల్ 11(తీన్మార్ న్యూస్): టేక్మాల్ మండలం, ధనురా గ్రామ శివారులోని శ్రీ దుబ్బగట్టు వెంకటేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవానికి గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరయ్యారు. ఆలయ అర్చకులు మంత్రికి స్వాగతం పలికారు. గుట్టపై వెలిసిన వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆనంతరం మంత్రి దామోదర రాజనర్సింహను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రమేష్, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు యూసుఫ్, వైస్ ఎంపిపి మంజుల రాజుగౌడ్, నాయకులు మాన్కిషన్ సత్యనారాయణ, మల్లారెడ్డి, శ్రీధర్ రెడ్డి, సాగర్, కిషోర్, రాజు, సంగమేష్, లక్ష్మణ్, మహేష్ రెడ్డి, ప్రవీణ్, శివ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఫైర్ స్టేషన్ కు ఎమర్జెన్సీ ఎక్విప్మెంట్ అందజేత..

డిచ్ పల్లి: అత్వాంగ్ డిచ్ పల్లి టోల్వే ప్రైవేట్ లిమిటెడ్ అద్వర్యంలో కార్పోరేషన్ సోషల్ రెస్పాన్సిబుల్ ( సిఎస్ అర్) ఇందల్ వాయి మండలంలోని గన్నారం గ్రామ స్వాగత తోరణం వద్ద ఉన్న అగ్నిమాపక శాఖ కు బుధవారం ఎమర్జెన్సీ ఎక్విప్మెంట్ లను అందజేశారు. (ఫోల్డబుల్ స్ట్రెచెర్స్ -20, సేఫ్టీ బెల్ట్ -25, అంబూ బ్యాగ్స్-25)లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అత్వాంగ్ టోల్ వే ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్టు మేనేజర్ అనిల్ కుమార్ సింగ్ మాట్లాడుతూ అగ్ని ప్రమాద సమయం లో అగ్ని మాపక సిబ్బంది చేస్తున్న సహాయానికి తాము ఈ వస్తువులను మేము ఇవి అందజేస్తున్నామని వివరించారు. అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ భను ప్రతాప్ మాట్లాడుతూ.. ఈ అత్యవసర వస్తువులు అందజేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ మేనేజర్ సతీష్, రూట్ ఆపరేషన్ మేనేజర్ విరాజ్ దేశ్పండే, టోల్ ప్లాజా మేనేజర్ చలపతి రావు, మేయింటినెన్స్ మేనేజర్ కృష్ణకాంత్, నారాయణ మూర్తి, ఫైర్ ఇన్స్పెక్టర్ సురేష్, అగ్ని మాపక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఘనంగా శాలువాతో సన్మానించారు.

# వనపర్తి జిల్లా లో ఘనంగా రంజాన్ పండగ వేడుకలు

**- ఈద్గా దగ్గర భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు**

**- శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మేఘారెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి**





వనపర్తి నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 11(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లాలో గురువారం భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. జిల్లాలో ని ముస్లింలు నూతన వస్త్రాలను ధరించి ఊరేగింపుగా ఈద్గా దగ్గర కు వెళ్ళి ప్రార్థనలు చేశారు. వనపర్తి పట్టణంలో వేలాది మంది ముస్లింలు ఈద్గా దగ్గర కు భారీ గా తరలి వెళ్లారు. అయితే వివిధ పార్టీ లకు చెందిన నా యకులు ఈద్గా దగ్గర కు వెళ్ళి ప్రార్థనలు ముగిసిన తరువాత ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వనపర్తి ఎమ్మెల్యే తూడిహొమేఘారెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి లు ఈద్గా దగ్గర ముస్లిం సోదరులను కలుసుకుని అప్యాయతతో ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ చెప్పి కరచాలం చేశారు. అదే విధంగా బీఆర్ఎస్, బిజెపి, టీడీపి, అఖిల పక్ష ఐక్య వేదిక నాయకులు హిందూ ముస్లింలు భాయి భాయి అంటూ పలుకరించుకుని ఆనందం పంచుకున్నారు."ఈద్ ఉల్ ఫితర్" వేడుకలను వనపర్తి జిల్లాలోని ముస్లిం ఈద్గా దగ్గర అందరు ఆనందముగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. నెల రోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లిం లు తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఇంటిలిపాధి సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అన్నిహొసేవలను మించిన మానవ సేవ అత్యునతమైనదని చాటి చెప్పే రంజాన్ పండుగ లౌకికవాదమునకు, మతసమరస్యానికి ప్రతికగా నిలుస్తుందని వివిధ పార్టీ ల నాయకులు చెప్పారు. ముస్లిం పవిత్ర గ్రంధము ఖురాన్ ఆవిర్బవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుకరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షనతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్ర పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయని ఎమ్మెల్యే మేఘారెడ్డి, చిన్నారెడ్డి లు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కాకుల సతీష్ కుమార్, చీర్ల చందర్, బీ.కృష్ణ, కిరణ్ కుమార్, సతీష్ యాదవ్, బిజెపిరాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సబిరెడ్డి వెంకటరెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చురాం, వనపర్తి జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ లు, తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి పార్లమెంటు బిజెపి సమావేశానికి తరలిన రాజపేట నాయకులు



రాజపేట, ఏప్రిల్ 11(తీన్మార్ న్యూస్): భువనగిరి బిజెపి పార్లమెంటు నియోజకవర్గస్థాయి సమావేశానికి గురువారం రాజపేట మండలంలోని బిజెపి నాయకులు ప్రతినిధులు తరలి వెళ్లారు. మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు ఆధ్వర్యంలో గ్రామంలో ప్రదర్శన నిర్వహించి ప్రత్యేక వాహనాలలో భువనగిరిలో జరిగిన సమావేశానికి వెళ్లారు. రాష్ట్ర అధ్యక్షుడు, మంత్రి కిషన్ రెడ్డి పాల్గొనే ఈ సమావేశం కి భారీగా తరలి వెళ్లారు. రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కస్తూరి మాధురి చంద్ర, దాచేపల్లి రాజు, దిడ్డి సత్యనారాయణ, బెడిద కృష్ణ, శంకర్, కోయ మధు,శేఖర్ రెడ్డి, సంజీవరెడ్డి, సిద్ధులు, కోయం మధు, బీరయ్య, సంగేమ్ మధు, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ బాధ్యతలు నుండి తప్పుకుంటున్న మండల పార్టీ అధ్యక్షులు



రాజపేట, ఏప్రిల్ 11(తీన్మార్ న్యూస్): రాజపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి పార్లమెంటు ఎన్నికల ప్రచార బాధ్యతలు నుండి తప్పుకుంటున్నట్లు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి లిఖితపూర్వకంగా లేఖను గురువారం పంపించారు. ఈనెల 15వ, తేదీన గుండె బైపాస్ సర్జరీ ఉన్న కారణంగా ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు లేఖలో పేర్కొన్నారు. తన స్థానంలో వేరే వారిని నియమించుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

# వడదెబ్బ నివారణకు చర్యలు చేపట్టాలి

**- ఆయా ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలి**

**- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య**



సిటీ: రోజు రోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే సమయాల్లో ప్రజలు నేరుగా సూర్య కిరణాలను తాకే స్థలాలు, పని ప్రదేశాల్లో వడదెబ్బకు గురి కాకుండా ఉండేలా నివారణా చర్యలు తీసుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని వీసీ హాల్లో బుధవారం 'జాతీయ కార్యక్రమం వాతావరణ మార్పు, మానవ ఆరోగ్యంపై' అనే అంశంపై ఏర్పాటు చేసిన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశానికి జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ టి.రఘునాథ స్వామితో కలిసి అదనపు కలెక్టర్ హాజరై మాట్లాడారు. జిల్లా వైద్య, విద్య, డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ, వ్యవసాయ, పశుసంవర్ధక, పబ్లిక్ వర్క్స్, పర్యావరణ, కాలుష్య నివారణ, మున్సిపల్ కమిషనర్ శాఖల వారు సమన్వయంతో పని చేయాలన్నారు. వడదెబ్బకు గురి కాకుండా ఉండేందుకు కూడళ్ల దగ్గర, పార్కుల వంటి స్థలాల వద్ద చలివేంద్రాలను ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయాలన్నారు. ఆయా చలివేంద్రాల్లో తాగు నీటిని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. బయటికి వెళ్లే ప్రతి ఒక్కరూ తలపై టోపీ, టవల్ ధరించాలన్నారు. ఓఆర్ఎస్ పౌడర్ కలిపిన నీటిని వెంట తీసుకెళ్లాలని సూచించారు. ఓఆర్ఎస్ ప్యాకె ట్లను యూపీహెచ్సీ, సీహెచ్సీ కేంద్రాలకు ఏఎన్ఎం, ఆశా వర్కర్లతో పంపిణీ చేయించాలన్నారు. వడదెబ్బ తగిలిన వారికి శీతల పానీయాలు కాకుండా, మంచి నీళ్లు, ఓఆర్ఎస్ కలిపిన నీళ్లు వెంటనే తాగించాలనీ, నీడ ఉండే ప్రదేశాల్లో ఉండేలా చూడాల న్నారు. ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఉండే ప్రదేశాల్లో నీడ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మూగాజీవాలకు, పక్షులకు మంచినీరు అందుబాటులో ఉండేలా చూడాల న్నారు. అనంతరం వడ దెబ్బ నుంచి రక్షించుకుందాం అనే పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ సాంబశివ రావు, డీఏఓ రేఖ, డీజీడబ్ల్యూఓ రేవతి, డీడబ్ల్యూఓ కృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా కంపుతో డ్రైనేజీ వ్యవస్థ

**- మురుగులోనే పల్లె జీవనం కానరాని స్వచ్ఛత!**

**- ఎక్కడి మురుగు అక్కడే**

**- పట్టించుకొన్ని అధికారులు**





ఆత్మకూరు, ఏప్రిల్ 11(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, ఆత్మకూరు మండలం, పిన్నంచర్ల గ్రామంలో మురుగు నీరు నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లుతుంది. ఈ డ్రైనేజీ కాలువల గుండా మురుగునీరు ప్రవహించే మార్గం లేక డ్రైనేజీ కాలువ నుంచి వెదజల్లే దుర్గంధం కారణంగా ఎప్పుడు ఎలాంటి రోగాల బారిన పడాల్సివస్తుందోనని ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. పిన్నంచర్ల గ్రామంలో నివసించే ప్రజలు ఇళ్లముందు కాలువల్లో మురుగు నీరు ఉన్నప్పటికీ తమ తలరాతలు ఇంతేనని గడుపుతూ వస్తున్నారు. దుర్వాసన వెదజల్లుతుండటంతో అనేక మందికి రోగాల భారిన పడుతున్నారు. పగలు,రాత్రి తేడా లేకుండా దోమలు దాడి చేస్తుండటంతో మలేరియా, ఫైలేరియా వంటి వ్యాధుల బారిన పడతానేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మురుగునీరు నిండి దోమల వ్యాప్తికి వృద్ధి చెందుతుంది. ప్రజలు ప్రతి రోజూ మురుగు నీటి మధ్య సహజీవనం సాగిస్తున్నారు. దీంతో రోగాలకు గురవుతున్న పరిస్థితులు దాపరిస్తున్నాయి. అధికారులు మాత్రం ఇలాంటి వాటిపై ఏమాత్రం దృష్టి పెట్టడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఎవరైనా ప్రజలు విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారి నుంచి ఎలాంటి స్పందన కనిపించడం లేదని ప్రజలు అంటున్నారు. సమస్యలు పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందడానికి ఈ ఘటనే నిదర్శనం. ఇప్పటికైనా అధికారులు మురుగు నీరు నిల్వ ఉండకుండా వెళ్లే మార్గం దిశగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# నీళ్లు అడిగాడని కేసు నమోదు

రంగారెడ్డి: నల్లనీళ్ళు రావడంలేదని అడిగిన పాపానికి మిషన్ భగీరథ అధికారులు ఓ వ్యక్తిపై కేసు నమోదు చేయించిన ఘటన రంగారెడ్డి జిల్లా మంచాల మండలం పటేల్ చెర్వు తండాలో చోటు చేసుకుంది.గత కొంత కాలంగా గ్రామస్థులు నీరు అందక ఇబ్బందులు పడుతున్నారు కాగ గ్రామంలో గత నాలుగు నెలలుగా నీటి కోరత ఎక్కువైంది. దీంతో కలెక్టరు కార్యాలయం లోని సంబంధిత అధికారులకు పిర్యాదు చేశాడు గ్రామస్థుడు రవి .మరుసటి రోజు ఎంక్వయిరీ కోసం మిషన్ భగీరథ ఏఈ, గ్రామపంచాయితీ కార్యదర్శి వచ్చి విచారించగా గ్రామస్థులు కొంత మంది నీళ్ళు రావడం లేదని చెప్పారు. అవసరాలకోసం పక్క గ్రామం నుండి డబ్బులు పెట్టి వాటర్ ట్యాంకర్లను తెచ్చుకుంటున్నామని

చెప్పడంతో అధికారులతో వచ్చిన వాటర్మెన్ కావాలని గొడవపడి నీళు ్ళ అడిగిన పాపానికి రాజు అనే వ్యక్తిపై మంచాల పోలీసు స్టేషన్ లో కేసు పెట్టినట్లు భాధితులు తెలిపారు.

# ప్రజా ఆరోగ్యమే దేశ శ్రేయస్సు: కరీంనగర్ వాకర్స్ అసోసియేషన్



కరీంనగర్: ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా సమావేశం త ఈ రోజున కరీంనగర్ లోని రెవెన్యూ గార్డెన్ డిస్టిక్ 33 ఏరియా కోఆర్డినేటర్ అన్నం నేనే సుధాకర్ రావు అధ్యక్షతన జరిగింది. ఉమ్మడి జిల్లాలో వాకర్స్ అసోసియేషన్ లను బలోపేతం చేయడమే లక్ష్యంగా వాకర్స్ అసోసియేషన్ లు కృషి చేయాలని నడవండి నడిపించండి. మానవసేవే మాధవసేవ అనే నినాదంతో కరీంనగర్ ఉమ్మడి జిల్లా వాకర్స్ అసోసియేషన్ కృషి చేస్తుందని ఇప్పటివరకు డిస్టిక్303 ఇంటర్నేషనల్ వాకర్ అసోసియేషన్ వరంగల్ జిల్లాతో కలిసి ఉంది కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 40 వాకర్ సంఘాలను ఏర్పాటు చేసుకొని డిస్టిక్ 304గా కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఏర్పాటు చేసుకొని వాకర్ సంఘాలు కృషి చేయాలని తీర్మానించుకోనైనది. అలాగే ఉమ్మడి జిల్లాలోని వాకర్ సంఘాలు తమ తమ సంఘాలలో హెల్త్ క్యాంపు. లు మరియు రక్తదాన శిబిరాలు వికలాంగులకు అనాధలకు తగిన సహాయం చేయాలని నిర్ణయించుకోనైనది. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ఏరియా కోఆర్డినేటర్ అన్నం నేనే సుధాకర్ రావు డిప్యూటీ గవర్నర్ లు గొట్టుముక్కుల రవీందర్ గుడిపాటి రమణారెడ్డి బూర జగదీశ్వర్ గౌడ్ గౌతమ్ రెడ్డి గార్లు జాయింట్ సెక్రెటరీ రఘునందన్ రాజ్ వాకర్స్ అసోసియేషన్ల అధ్యక్షులు కల్వకుంట్ల ప్రమోదరావు కన్నం శ్రీనివాస్ వెంకట్ రెడ్డి అనుమాండ్ల రఘుపతి రెడ్డి సమ్మిరెడ్డి కనుక చారి లింగన్న రాజేందర్ కోటేష్ మధుసూదనా చారి కెముసారం తిరుపతి ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎర్ర నరసయ్య, పెంచాల కిషన్ రావు, చాడ రవీందర్ రెడ్డి, వల్లాల శ్రీనివాస్ గౌడ్, విద్యాసాగర్ రెడ్డి, దాసరిఅశోక్ కేసి మూర్తి, తిరుపతి, సుమన్, జిఎస్ ఆనంద్, వెంకటేష్, కిషోర్ గౌడ్, వాకర్స్ అసోసియేషన్ల ప్రతినిధులు, కాశ్మీర్గడ్డ వాకర్ అసోసియేషన్ ప్రతినిధులు జావేద్ అలీ, నారాయణ, లక్ష్మీ రాజ్యం, సాగర్ శ్రీనివాస్, ఇమామ్, లతో పాటు 100 మంది వాకర్స్ పాల్గొన్నారు.

# తెలంగాణలో ఏనుగుల మంద

అదిలాబాద్,: అసలే ఇది ఎండాకాలం.. పంటలు చేతికి వచ్చేకాలం. అంతంతమాత్రంగానే గత ఏడాది వర్షాలు కురవడంతో.. యాసంగిలో రైతులు ఒక మోస్తారు కంటే తక్కువగానే పంటలు సాగు చేశారు. ఆ పంటలు ఇప్పుడు చేతికి వచ్చే స్థాయికి చేరుకున్నాయి. మరి కొద్ది రోజుల్లో పంట సాయం ఇంటికి వస్తుందని రైతులు భావిస్తుంటే.. హఠాత్తుగా గజరాజుల మంద ఆ పంటలపై పడింది. మదమెక్కిన ఏనుగులు నోటికి అందింది తిన్నాయి. కాలికి దొరికిన దాన్ని తొక్కాయి. ఫలితంగా రైతుల పంటలు మొత్తం నాశనమయ్యాయి. దీంతో రైతులు లబోదిబోమంటున్నారు. పైగా ఆ ఏనుగుల మందలో ఓ ఏనుగు ఓ రైతును తొక్కి చంపేసింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చోటు చేసుకున్న ఈ సంఘటన కలకలం సృష్టిస్తోంది. సాధారణంగా ఏనుగులు ఎండాకాలంలో దాహం తీర్చుకోడానికో, నీడ కోసమో జనావాసాలకు వస్తుంటాయి. కానీ ఈసారి తెలంగాణ రాష్ట్రంలోకి మహారాష్ట్ర ప్రాంతానికి చెందిన ఏనుగులు జనావాసాల్లోకి వచ్చేది దాహం తీర్చుకోడానికి కాదట. నీడ కోసం అంతకంటే కాదట.. తెలంగాణ రాష్ట్రంలోని మహారాష్ట్రకు సరిహద్దుగా ఉన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ప్రాణహిత నది ఒడ్డున ఉన్న పొల్లాలో రైతులు సాగు చేస్తున్న పుచ్చకాయ, చెరుకు పంటలను తినేందుకు అవి వచ్చాయట. వాస్తవానికి ఈ ఏనుగులు ప్రాణహిత నదిని దాటడం ఇదే మొదటిసారి కాదు. ఈ ప్రాంతంలో సాగు చేస్తున్న పుచ్చకాయ, చెరకు పంటలు ఏనుగులకు అత్యంత ఇష్టమని.. సుదూర ప్రాంతం నుంచే వాటి వాసనను ఏనుగులు పసిగడతాయని అటవీశాఖ అధికారులు అంటున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పెంచికల్ పేటలోని కొండపల్లి గ్రామంలో పుచ్చకాయ, బెజ్జూరు పట్టణ శివారులోని రైతులు చెరుకు పంటను సాగు చేస్తున్నారు. ఇక సలగుపల్లిలోని చెరుకు తోటల్లోకి ఏనుగులు ప్రవేశించాయి. అయితే ఆ తోట చిన్నది కావడంతో వదిలేశాయి. ఏప్రిల్ 4న ఓ రైతు తన పుచ్చ తోటకు నీరు పెడుతుండగా ఓ ఏనుగు తొక్కి చంపేసింది. ఇక ఆ ఏనుగు గతంలో పలుమార్లు ప్రాణహిత నదిని దాటిందని.. ప్రస్తుతం గడ్చిరోలి మీదుగా చత్తీస్ గడ్ కు వెళ్లిందని ఆసిఫాబాద్ జిల్లా అటవీ అధికారి చెప్తున్నారు. ఏప్రిల్ 3న ఆ ఏనుగు తొలిసారిగా తెలంగాణలోకి ప్రవేశించిందని,



మహారాష్ట్రలోని సరిహద్దు గ్రామాలకు ఏనుగు తిరిగి వచ్చిందని ఆయన చెబుతున్నారు.. అయినప్పటికీ సరిహద్దు గ్రామాల ప్రజలు మరికొద్ది రోజులు జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచిస్తున్నారు. బెజ్జూరు మండలం నాగ పల్లి ప్రాంతంలో రైతుల విస్తారంగా పుచ్చ సాగు చేస్తున్నారు. ప్రాణహిత నది వెంట ఉన్న సిద్ధాపూర్, ఎలకపల్లి గ్రామాల్లో చెరుకు సాగు చేస్తున్నారు.. గత కొన్ని సంవత్సరాల నుంచి బెజ్జూర్ కేంద్రంగా బెల్లం ఉత్పత్తి జరుగుతోంది. అందువల్ల ఈ ప్రాంతంలో రైతులు ఎక్కువగా చెరకు సాగు చేస్తున్నారు. గతంలో ఈ ప్రాంతాలన్నీ దట్టమైన అడవులుగా ఉండేవి. అయితే చాలామంది ఆ వృక్షాలను నరికివేసి ఆ భూములను పంటపొలాలుగా మార్చారు. ఫలితంగా ఏనుగులు గ్రామాల మీద పడుతున్నాయి. పంట చేలను నాశనం చేస్తున్నాయి. పుచ్చ, చెరకును పీల్చి పిప్పి చేస్తున్నాయి. వర్షాకాలంలో అడవులు పచ్చగా ఉంటాయి కాబట్టి.. తినడానికి పండ్లు దొరుకుతాయి కాబట్టి ఏనుగులు బయటకు రావడం లేదు. కానీ ఎండాకాలంలో అవి ఆహారన్వేషణకు బయటికి వస్తున్నాయి. చెరకు, పుచ్చ పంటల వాసనను అవి సుదూర ప్రాంతాల నుంచి పసిగడతాయి కాబట్టి.. ఆ పంటచేల మీద పడుతున్నాయి. అడ్డుగా ఎవరైనా రైతులు వెళ్తే వారిపై దాడులు చేస్తున్నాయి.. అయితే ఇలా ఏనుగులను ఎదుర్కోవడంలో పశ్చిమ బెంగాల్ కు చెందిన సేజ్ అనే స్వచ్ఛంద సంస్థ అటవీ శాఖ సిబ్బందికి శిక్షణ ఇస్తోంది. ఈ శిక్షణ తుది దశలో ఉంది.

# వలస బతుకులకు వెట్టి తప్పదాయే

- -బాల కార్మికులపై జాలి లేదాయే
- -బలపం పట్టాల్సిన చేతులతో ఇటుకలు మోస్తున్న వైనం
- -నిదురపోతున్న జిల్లా యంత్రాంగం
- -నిప్పుల కుంపటిలో రక్తపు చెమటలు
- -వసతులు కల్పించని ఇటుకబట్టీల యజమాన్యం



పెద్దపల్లి: వలస బతుకులకు వెట్టి తప్పదనుకుంటే... పోనీ బాల కార్మికులతో పనులు చేయించు కోవద్దని చట్టాలు, ప్రభుత్వం బలంగా చెపుతున్నా అధికారులు కళ్ళు మూసుకొని కార్యాలయంకు పరిమితం అవుతున్నారు. వారిపై జాలి చూపే నాథులు లేకపాయే.. బలపం పట్టాల్సిన చేతులతో ఇటుకలు మోస్తున్న వారికి చదువు లేక వారి తల్లితండ్రుల మాదిరి ఈ ఇటుక బట్టీల్లో జీవితం మగ్గి పోవలిసిందేనా... నిప్పుల కుంపటిని తలపిస్తున్న ఎండలో ఆ అమాయక కార్మికులు రక్తపు చెమటలు చిందిస్తుంటే యాజమాన్యం మాత్రం వారికి ఎలాంటి వసతులు కలిపించలేదు కదా, వారు మాత్రం ఏసీల్లో సేద తీరుతున్నారు. వివరాల్లోకి వెళ్ళితే ఈ నెల ఐదున మండలంలోని రాఘవపూర్ రంగంపల్లి మధ్యలో గల ఓ ఇటుక బట్టీలో పనులు చేస్తున్న వలస కార్మికులతో పాటు బాల కార్మికులు కూడా కనిపించారు. ఫోటోలు తీస్తుండగా పిల్లలు అక్కడి నుండి జారుకోవడం కనిపించింది కొద్దిసేపు ఆ పరిసర ప్రాంతాలను గమనించగా అక్కడ కార్మికులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించకపోవడంతో పాటు ఆ నిప్పుల కుంపటి కురిపిస్తున్న ఎండలో వారు చేస్తున్న పనులు దయగలవారి ఎవరి కళ్ళు అయినా చెమర్చక తప్పదు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఎండల విషయంలో తగిన సూచనలు సలహాలు అందిస్తున్న ఇక్కడ వీరికి మాత్రం ఎలాంటి వి వర్తించదనే చెప్పాలి. మరి ఇటుక బట్టీల యాజమాన్యంకు వేరే చట్టాన్ని అమలు చేస్తున్నారో ఏమో తెలియదు కానీ ఇటు వైపు అధికారులు కన్నెత్తి కూడా చూడరు. జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్నా కూడా ఈ ఇటుక బట్టిలపై ఏ అధికారి దృష్టిసారంచకపోవడం శోచనీయం. జిల్లా కార్మిక, ఆరోగ్య శాఖ అధికారు లతోపాటు పలు శాఖల అధికారులు ఈ విషయంలో కార్యాలయాలకే పరిమితం అవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అటు పైగా ఇటుకబట్టి యాజమాన్యాల ధన బలం ముందు అధికారులు తేలిపోతున్నారనే విషయం పలు సందర్భాల్లో తేటతెల్లమైంది కూడా. గతంలో కార్మికులపై జరిగిన దాడులకు విసిగెత్తి ఇక్కడి నుండి వెళ్ళిపోయిన సందర్భాలు అనేకం ఉన్నాయి. కానీ అక్కడ పనులు లేక పొట్ట చేత పట్టుకొని ఇక్కడికి రాక తప్పడం లేదు. అయితే వీరికి అనుకూలంగా ఉన్న చట్టాలతో కార్మికులను సమయ పాలన లేకుండా తీవ్రమైన ఎండల్లో పనులు చేయించుకుంటున్నారు. వీరి కోసం పోరాటం చేస్తున్న పలు సంఘాలు ఉన్నా, వీరికి ఎలాంటి న్యాయం జరగడం లేదు. అందరూ చట్టాలను అనుకూలంగా మార్చుకుంటున్నారే కానీ వీరికి మాత్రం ఫలాలు అందించడంలో ఒక అడుగు వెనకనే వుంటున్నది. నిత్యం వందలాది కార్మికులు రోగాల బారిన పడి లేవలేని పరిస్థితుల్లో ఉన్నా వాళ్లకు సరైన వైద్యం అందించడంలో యాజమాన్యాలు విఫల మవుతున్నారనడానికి ఇది వరకు జరిగిన కొన్ని మరణాలే సాక్ష్యం. మరణాలను, హత్యలను కప్పిపుచ్చడంలో కూడా మన ఇటుక బట్టీల యాజమాన్యా లకు అలవాటైన విషయం అందరికి విదితమే. కార్మికులకు పంచభక్ష పరమాన్నం లేకున్నా ఉండేందుకు కనీస సౌకర్యాలు, తమ పిల్లలకు కాసింత చదువు. వీటిని బట్టీల యాజమాన్యం కలిపిస్తే వారే దేవుళ్ళు అంటారేమో ఈ అమాయకుపు వలస కార్మికులు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# లారీలు,క్వారీలు ఉన్నాయన్నోళ్లు ఆధారాలు చూపించాలే

- -కాంగ్రెస్ సర్కార్‌లోనే అక్రమంగా ఇసుక తరలిస్తాండ్లు
- -నిరాధార ఆరోపణలు చేసి ప్రజల నుంచి దూరం చేసిండ్లు
- -ప్రజల కోసమే పని చేశా...నా పక్షాన ప్రజలే ప్రశ్నించాలే
- -ప్రెస్‌మీట్‌లో జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్



మంథని: పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా, జెడ్పీ చైర్మన్‌గా పని చేసిన తనపై కాంగ్రెస్ నాయకులు లేని పోని ఆరోపణలు చేశారని, ఈ ప్రాంతంలోని ఇసుక క్వారీలు, లారీలన్నీ తనవేనని బదనాం చేశారని, ఇసుక క్వారీలు, లారీల ఆధారాలు చూపించాలని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. బుధవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల ఆశీర్వాదంలో ఒకసారి ఎమ్మెల్యేగా, మరోసారి జెడ్పీచైర్మన్‌గా పదవీ బాధ్యతలు నిర్వహించానని, ఆనాడు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత హైదరాబాద్‌కు మకాం మార్చకుండా ఇక్కడే ఉంటూ ప్రజలతో కలిసి వారికి తనవంతు సేవలు అందించానని అన్నారు.

ప్రజలకు సేవ చేయడాన్ని జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు నాటి నుంచి మొన్నటి వరకు తనపై అసత్యపు ఆరోపణలు చేశారని అన్నారు. ఈ ప్రాంతంలో నడుస్తున్న ఇసుక క్వారీలన్నీ తనవేనని, లారీలన్నీ తనవేనని ప్రచారం చేసి ప్రజలను మభ్యపెట్టారని అన్నారు. ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న క్వారీలే ఇప్పుడు నడుస్తున్నాయని, ఆనాడు ఇసుక క్వారీలు, ఇసుకకు సంబంధించి డబ్బులు ప్రభుత్వ ఖజానాకు చేరేవని, కానీ ఈనాడు అక్రమ ఇసుక రవాణా జరుగుతోందని అన్నారు. ఇటీవలి కాలంలో భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్, కాటారం, మంథని, ముత్తారం మండలాల్లోని ఇసుక క్వారీల నుంచి అక్రమంగా తరలివెళ్లున్న అనేక లారీలను పోలీసులు పట్టుకుని కేసులు నమోదు చేస్తున్నారని ఆయన అన్నారు. అక్రమ ఇసుక రవాణా ఏ ప్రభుత్వం,ఎవరి హయాంలో జరుగుతుందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఆనాడు తనపై అసత్య ప్రచారం చేశారని, ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో తనపై చేసిన ఆరోపణలను ఎందుకు రుజువు చేయడం లేదని ప్రశ్నించారు. కేవలం ప్రజలను తప్పుదోవ పట్టించి తనను దూరం చేయాలన్నదే వారి లక్ష్యమన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి అధికారం అప్పగిస్తే వంద రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలు అర్థం చేసుకోవాల న్నారు. ఎమ్మెల్యేగా జెడ్పీ చైర్మన్‌గా తాను ఈ ప్రాంత ప్రజల కోసమే పనిచేశానని, మొట్టమొదటి బీసీ బిడ్డగా అవకాశం వస్తే ఈ ప్రాంతంలోనిపేదవర్గాలకు మేలు చేయాలని తాపత్రయపడ్డానని అన్నారు. నిరాధారమైన ఆరోపణలు చేసి ప్రజల నుంచి దూరం చేసిన కాంగ్రెస్సోళ్లను ప్రశ్నించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని, మంథని నియోజకవర్గ ప్రజలు తన పక్షాన కాంగ్రెస్ నాయకులను ఆధారాలు చూపించాలని డిమాండ్ చేయాలన్నారు. 2018, 2023లో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ నాయకులు రాబోయే ఎన్నికల వరకు ఎదురు లేకుండా చేయాలని కుట్రలు చేస్తున్నారని, రాబోయే రోజులు మంథని నియోజకవర్గంలో ఎవరిని ఎదుగనీయకుండా చేయడంతో పాటు ఎదిగిన తనను ఖతం చేయాలని చూస్తున్నారని ఆయన వాపోయారు. తన గన్‌మెన్‌లు పోయిన వెంటనే తనపై దాడులు చేస్తారని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రజలు చైతన్యవంతులై తనపై చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపించాలని కాంగ్రెస్సోళ్లను ప్రశ్నించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ ఆరేపల్లి కుమార్ నాయకులు తగరం శంకర్ లాల్, జక్కు రాకేష్, వేల్పుల గట్టయ్య లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# భాగ్యనగరానికి డేంజర్ బెల్స్

హైదరాబాద్: వేసవి వచ్చేసింది. మార్చిలోనే మాడు పగిలేలా ఎండలు దంచికొట్టాయి. ఏప్రిల్‌లో పగటి ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్‌కుపైగా నమోదవుతున్నాయి. ఇంకా మే నెల మిగిలే ఉంది. రోహిణి కార్తెలో రోకళ్లు పగిలేలా ఎండలు కొట్టడం ఖాయం. మరోవైపు వాతావరణ శాఖ ఇప్పటికే ఎల్లో, ఆరెంజ్ అలర్ట్ జారీ చేస్తోంది. ఈ క్రమంలో రానున్న రోజుల్లో ఎలా ఉంటుందో అన్న ఆందోళన ప్రజల్లో కనిపిస్తోంది. ఈ క్రమంలో భాగ్యనగరానికి బిగ్ అలర్ట్ తెరపైకి వచ్చింది. హైదరాబాద్‌కు తాగునీటి కష్టాలు తప్పేలా లేవు అన్న అంశం తాజాగా తెరపైకి వచ్చింది. ఇప్పటికే బెంగళూరు నీటి ఎద్దడితో అల్లాడుతోంది. ఈ నేపథ్యంలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఇటీవల వెల్లడించిన ఓ అధ్యయనంలో కాంక్రీట్ నిర్మాణాలు పది రెట్లు పెరగడం కారణంగా భూగర్భ నీటిమట్టాలు 79 శాతం తగ్గుముఖం పట్టాయని తెలిపింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ పరిస్థితి ఏమిటి అన్న చర్చ జరుగుతోంది. బెంగళూరు పట్టణ విస్తరణ 1973లో 8 శాతం ఉండగా, 2023 నాటికి 93.3 శాతానికి పెరిగింది. ఈమేరకు నీటి వనరులు పెరగలేదు.


పట్టణ విస్తరణ పెరగడానికి, నీటి మట్టాలు తగ్గడానికి బలమైన సంబంధం ఉందని అధ్యయనం తెలిపింది. పట్టణం అంతా కాంక్రీట్ జంగిల్ కావడంతో నీరు ఇంకే అవకాశం లేక భూగర్భ జలాలు క్రమంగా పడిపోతూ వచ్చాయని వెల్లడించింది. ఇప్పుడు హైదరాబాద్‌ను ఈ నివేదిక భయపెడుతోంది. వాస్తవానికి తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి రికార్డుల ప్రకారం హైదరాబాద్‌లో 185 నోటిఫైడ్ నీటి కుంటలు ఉన్నాయి. అయితే వీటిలో ఎక్కువ శాతం కలుషితం అవగా 20 వనరులు పూర్తిగా ఎండిపోయాయి. దీంతో హైదరాబాద్‌కు కూడా నీటి సమస్య తప్పదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కోటిన్నర జనాభా ఉన్న గ్రేటర్ హైదరాబాద్ మహానగరానికి ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్, సింగూర్, మంజీరా, కృష్ణా 1,2, 3, గోదావరి ఫేజ్ -1 నుంచి నీటి సరఫరా జరుగుతుందని జలమండలి అధికారులు పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలోని కోర్ సిటీ ఉఊఓఅ 1098 ఓఒఆ, ౯ఖీఖీ ఏరియాల్లో 270ఓఒఆ, మిషన్ భగీరథ 150 ఓఒఆ సరఫరా చేస్తున్నట్లు ప్రకటించారు. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది 4.12శాతం నీటి సరఫరాకు డిమాండ్ పెరిగిందన్నారు అధికారులు. హైదరాబాద్ మహానగరంలో నీటి సమస్యపై 1700 ప్రాంతాలు, 37వేల ఇండ్లలో సర్వే చేయించిన వాటర్ బోర్డు, డిమాండ్‌కు కారణం గ్రౌండ్ వాటర్ తగ్గడమే అని తేల్చినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు వస్తాయనే ఇంకుడుగుంతలు లేని వాళ్ళు ఖచ్చితంగా ఏర్పాటు చేసేలా ఆదేశాలు ప్రభుత్వం ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే 37 మందికి నోటీసులు కూడా జీహెచ్ఎంసీ నుంచి ఇచ్చినట్లు వివరించారు. నగరంలో వాటర్ సమస్య ఉన్నప్పటికీ గత ఏడాది మార్చి నెలలో 21వేల మంది కస్టమర్స్ వాటర్ ట్యాంకర్లు అడిగితే, ఇప్పుడు 31వేల ట్యాంకర్లకు డిమాండ్ పెరిగినట్లు తెలిపారు. మహానగర వ్యాప్తంగా 78 పిల్లింగ్ స్టేషన్లు ఉంటే 700 ట్యాంకర్లు 24 గంటల పాటు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఇక, రాబోయే రోజుల్లో డిమాండ్ మరింత పెరిగేటువంటి అవకాశం ఉన్నది. ఇప్పుడు ఒక నెల రోజుల్లో 1,50,000 ట్రిప్పులు నీళ్లను అందిస్తుంటే, మేలో రెండు లక్షల 50 వేలు, జూన్ జూలైలో మూడు లక్షల వారికి డిమాండ్ పెరిగే అవకాశం ఉంటుందని వాటర్ బోర్డు అంచనా వేస్తోంది. వీటన్నిటిని తట్టుకోవాలంటే ఇప్పుడున్న ట్యాంకర్లతో పాటు మరొక 300 ట్యాంకర్లను సైతం పెంచాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది. ఇందులో భాగంగా ఇప్పటికే 300 మంది డ్రైవర్లను సైతం తీసుకున్నామని, రెండు వందల మంది వరకు రిపోర్ట్ కూడా చేశారని వివరించారు. ఇక డొమెస్టిక్‌తో పాటు బేవరేజ్‌కు సైతం నీటిని సరఫరా చేస్తున్నామని బేవరేజ్ కంపెనీలు వాటర్ బోర్డ్‌కు ఎంతో ముఖ్యమైనదని ఎలాంటి పరిస్థితులు వచ్చిన బేవరేజ్ కు వాటర్ ను ఆపే అవకాశం ఇవ్వలేదని స్పష్టం చేశారు ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్. డొమెస్టిక్ కంటే బేవరేజ్ నుంచే దాదాపు కేవలం 40 కోట్లకు పైగా ఆదాయం వస్తుందని అన్నారు. అయితే నగరానికి సరిపడేంత నీటి లభ్యత ఉన్నప్పటికీ వాటిని ప్రజలకు చేర్చేందుకు కావలసిన ట్యాంకర్లు ఎక్విప్మెంట్ మ్యాన్ పవర్ మాత్రం ఇంకా అందుబాటులోకి రాలేదని, వాటన్నిటిని వచ్చే వారం పది రోజుల్లోనే సెట్ రైట్ చేస్తామన్నారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు అన్ని వస్తువులు కల్పిస్తామని అన్నారు దానికిషోర్. ప్రస్తుతానికి గ్రేటర్ హైదరాబాద్‌లో 2వేల ఓఒఆ వాటర్ ను సప్లై చేస్తున్నామని భవిష్యత్తులో ఈ డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉన్నప్పటికీ ఎక్కడ ఇబ్బందులు లేకుండా చూస్తామంటున్నారు. సోషల్ బిల్డప్ చేయడమే కాకుండా? ఎమర్జెన్సీ పంపింకు సైతం ఏర్పాటు చేశామని జల మండలి అధికారులు తెలిపారు. నగర ప్రజలకు బెంగళూరు తరహా ఇబ్బందులు రావని రాబోవని పేర్కొన్నారు. కానీ అధికారుల ఏర్పాట్లు ఒకవైపు, గ్రౌండ్ లెవెల్ లో డిమాండ్ మరోవైపు చూస్తుంటే కచ్చితంగా రాబోయే రోజుల్లో నీటి కటకట తప్పే విధంగా లేదు అన్నట్లుగానే అనిపిస్తుంది. కానీ అధికారులు మాత్రం ధీమాతో ఉన్నారు. చూడాలి మరీ రాబోయే రెండు నెలల కాలాన్ని అధికారులు ఎలా హ్యాండిల్ చేస్తారో..!ఇప్పటికే సిటీ ఔట్‌కట్స్‌లో తీవ్ర నీటి సమస్య మొదలైంది. ఈ నేపథ్యంలో? ఇప్పటికైనా వర్షపునీరు భూమిలో ఇంకేలా చర్యలు చేపట్టాలని పర్యావరణ వేత్తలు సూచిస్తున్నారు. 200 చదరపు మీటర్ల కంటే ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వర్షపు నీటి గుంతలు ఏర్పాటు చేయాలని పేర్కొంటున్నారు. లేదంటే హైదరాబాద్ కూడా త్వరలోనే మరో బెంగళూరు అవుతుందని హెచ్చరిస్తున్నారు.

# 21 ఏళ్ల తర్వాత రామాలయం పున: ప్రారంభం..

రాయ్ పూర్: నక్సల్స్ ప్రభావం అధికంగా ఉన్న రాష్ట్రాల్లో ఛత్తీస్గఢ్ ఒకటి. ఇక్కడి సుక్మా జిల్లాలోని లఖాపాల్, కేరళపెండా గ్రామాల సమీపంలో 1970లో బిహారీ మహారాజు ఓ రామాలయాన్ని నిర్మించారు. అయితే గుడిలో ఎలాంటి పూజలు చేయకూడదని 2003లో నక్సల్స్ ఈ ఆలయాన్ని మూసివేశారు. దీంతో వారు బెదిరింపుల కారణంగా అప్పటి నుంచి ఇప్పటివరకూ(21ఏళ్లు) ఏ ఒక్కరూ రాముడి గుడి తలుపులను తెరిచేందుకు సాహసించలేదు. ఇదిలా ఉంటే సీఆర్పీఎఫ్ 74వ బెటాలియన్ కోసం ఓ శిబిరాన్ని(లఖాపాల్ క్యాంప్) కేరళపెండా గ్రామానికి సమీపంలో గతేడాది మార్చిలో ఏర్పాటు చేశారు అధికారులు. ఈ క్రమంలో తమ గ్రామంలో ఉన్న పురాతనమైన రామాలయం గురించిన వాస్తవాలను సీఆర్పీఎఫ్ సిబ్బందికి తెలియజేశారు గ్రామస్థులు. ఇది తెలుసుకున్న రక్షణ దళం అధికారులు ఎలాగైనా ఆలయాన్ని తిరిగి తెరిపించి ఎప్పటిలాగే పూజలు జరుపుకునేలా చర్యలు తీసుకున్నారు. ఇలాగైనా మారుమూల ప్రాంతంలో ఉన్న ఈ గ్రామప్రజలు జనజీవన స్రవంతిలో కలుస్తారని భావించారు. ఆ మేరకు తాజాగా తాళం వేసి ఉన్న మందిరం తలుపులను తెరిచి ఆలయ పరిసరాలను శుభ్రపరిచారు. అనంతరం సదరు గ్రామ ప్రజల సాయంతో సంప్రదాయబద్ధంగా పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఆ తర్వాత గుడిని బాధిత గ్రామ పెద్దలకు అప్పగించారుఅయితే ఆలయ నిర్మాణానికి అవసరమైన సామగ్రిని సమకూర్చేందుకు గ్రామస్థులు అప్పట్లో సుమారు 80 కిలోమీటర్ల దూరం కాలినడకన ప్రయాణించారని సీఆర్పీఎఫ్ 74వ బెటాలియన్ కమాండెంట్ హిమాన్షు పాండే తెలిపారు. ఆ సమయంలో సరైన రహదారి, రవాణా సౌకర్యాలు కూడా లేని ఈ ప్రాంతానికి పదుల కిలో మీటర్లు నడిచి ఆలయ నిర్మాణంలో భాగమైన గ్రామస్థులను మెచ్చుకున్నారు. కాగా, ఇదంతా ఆ శ్రీరాముడిపై భక్తితోనే చేశామని చెబుతున్నారు కేరళపెండా గ్రామప్రజలుఆలయాన్ని నిర్మించిన తర్వాత గ్రామస్థుల్లో చాలామంది వరకు మాంసం, మద్యానికి దూరంగా ఉన్నారట. గ్రామంలోని ప్రజలందరూ తమ మత విశ్వాసాలు, అలవాట్ల కారణంగా హింసకు ఆమడ దూరంలో ఉండేవారట. దీంతో గ్రామం నుంచి తమకు కావాల్సిన సహాయసహకారాలను పొందలేకపోయేవారు నక్సల్స్. ఇలా ప్రజల మద్దతు కరువవ్వడం వల్ల ఆగ్రహం తెచ్చుకున్న నక్సలైట్లు 2003లో గ్రామంలోని రాముడి గుడికి తాళం వేశారు. పూజలు చేయడాన్ని నిషేధించారు. ఆలయం నిర్మించిన కొత్తలో గ్రామంలో పెద్ద ఎత్తున జాతరను కూడా నిర్వహించేవారట ప్రజలు. ఈ జాతరకు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చేవారు. కానీ, నక్సల్స్ బెడద కారణంగా చివరకు ఆ జాతరకు కూడా బ్రేక్ పడిందని చెబుతున్నారు ఇక్కడి ప్రజలు. ఇక రెండు దశాబ్దాలుగా మూతపడ్డ తమ గుడిని సీఆర్పీఎఫ్ అధికారుల చొరవ చూపి తెరిపించడం వల్ల వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు కేరళపెండా గ్రామస్థ

# పట్టుబడ్డ ఇసుక వేలం

నిజాంసాగర్: నిజం సాగర్ మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఇసుకను వేలంపాట ద్వారా విక్రయిస్తున్నామని ఎమ్మార్వో బిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 10 రోజుల క్రితం ఇసుకను అక్రమంగా తరలిస్తున్నటువంటి మూడు ట్రాక్టర్లను ఎస్సై సుధాకర్ పట్టుకున్నాడని ఆట్టి ఇసుకను సోమవారం రోజు ఉదయం 11.30 కు నిజం సాగర్ పోలీస్ స్టేషన్లో వేలంపాట ద్వారా ఇసుకను విక్రయిస్తున్నామని ఆయన తెలిపారు. ఇసుక ధర ఒక్క క్యూబిక్ మీటర్ వచ్చి 662 గా ప్రభుత్వం నిర్ణయించిందని ట్రాక్టర్లో మొత్తం 2.50 క్యూబిక్ మీటర్ ల ఇసుక ఉందని ఆయన తెలిపారు. ఆసక్తి గలవారు వచ్చి ఇసుకను



వేలంపాట ద్వారా దక్కించుకోవాలని ఆయన సూచించారు.

